# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం




సంపుటి: 01 | సంచిక: 281 | హైదరాబాద్ | శుక్రవారం | 28-03-2025 | పేజీలు: 08



## ఎస్ఆర్‌హెచ్‌ను చెడుగుడు ఆడుకున్న లక్నో..


సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం

5 వికెట్ల తేడాతో గెలుపు

23 బంతులు మిగిలి ఉండగానే లక్నో విక్టరీ

16.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసిన లక్నో.

3



## ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియ వెంటనే నిలిపివేయాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్

400 ఎకరాల ప్రభుత్వ భూమి వేలానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

ప్రభుత్వ భూములు అమ్మితే భవిష్యత్తు కష్టం

హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):

ఆర్థిక వనరుల సమీకరణ పేరిట గచ్చిబౌలి ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దీనిపై సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ భూముల వేలం

మిగతా 2లో..



2

## సిర్పూర్ పేపర్ మిల్లు ఎన్నికలు నిర్వహించాలి

బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

యాజమాన్యం, అధికారులు కుమ్మక్కుతోనే ఎన్నికలు వాయిదా



2

## అసెంబ్లీలో అవయవదానం బిల్లు.. కేటీఆర్, హరీష్‌రావు రియాక్షన్ ఇదే..

బిల్లును ప్రవేశ పెట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2

## నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తా..

ఆయనకు ఫ్రస్టేషన్ తగ్గట్లేదు..

కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

మాటల యుద్ధంతో హీట్ పెంచిన నేతలు

రుణమాఫీపై కేటీఆర్ సవాల్

హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):

చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లు మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వం తనపై కక్ష కట్టి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం చూపించారు. అనంతరం కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ ఎందుకో అర్థంకావడంలేదు అని

మిగతా 2లో..



## యోగి, స్టాలిన్ మధ్య మాటల యుద్ధం

- తమిళనాడులో ఓటు బ్యాంకు ప్రమాదంలో పడటంతో భాషా వివాదం
- ఒకరిపై ఒకరు విమర్శలు
- యోగి తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదు: స్టాలిన్

2



## ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

- దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తాం
- 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం

2



2

## తెలంగాణలో దంచి కొడుతున్న ఎండలు

- నిజామాబాద్ లో అత్యధికంగా 40.1 డిగ్రీల ఎండ
- కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

## మల్లారెడ్డి మాస్ స్పీచ్

ప్రభుత్వానికి 1100 కోట్లు వచ్చే ప్లాన్ చెప్తా అంటూ కామెడీ

మేడ్చల్ నియోజకవర్గం ఇబ్బందులపై అసెంబ్లీలో వివరణ




2

## తెలంగాణ పరిశ్రమల అభివృద్ధిపై అసెంబ్లీలో వేడివేడి చర్చ

- ఫార్మా సిటీకి ప్రతిపక్షాల అడ్డంకులు – మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు
- బీఆర్ఎస్ భూసేకరణ విధానం పై మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు



2



2

## లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం

నియోజకవర్గాల సంఖ్య పెంపుపై కేంద్రానికి అసెంబ్లీ తీర్మానం

## కక్ష సాధించాలనుకుంటే.. కేటీఆర్‌ను జైల్లో పెట్టేవాళ్లం!

ఆ కోపాన్ని దిగమింగుకుని పరిపాలన చేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి

డ్రోన్ ఎగరేస్తే...ఐదు వందల ఫైన్ వేసే వాళ్ళు కానీ నక్సలైట్ లు ఉండే సెల్ లో పెట్టారు

16 రోజులు సెల్ లో పెట్టారు

# నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తా..

మొదటిపేజి తరువాయి

ఆయన అన్నారు. ఆయన సీఎం సీటులో కూర్చుంటా అన్నాడు.. కూర్చున్నా కూడా కూల్ కావడం లేదంటూ సెటైర్ వేశారు కేటీఆర్. ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు ఇవ్వదంటూ.. ఎన్నికల కమిషన్ లేఖ రాసింది అప్పటి పీసీసీగా రేవంత్ రెడ్డినే అని ఆయనఅన్నారు. ఇప్పుడు మేము రైతుబంధు అపాం అని నిందలువేస్తున్నామన్నారు.. కావాలంటే.. ఆయన ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన లేఖ కాపీ నాదగ్గర ఉంది ప్రూఫ్ చూడండని ఆయన అన్నారు. ప్రతి సారి రుణమాఫీ అంటారు.. ఏ ఒక్కగ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయితే నేను శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటా అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కొండారెడ్డిపల్లి పోదామా.? లేకుండా.. సిరిసిల్ల పోదామా..? అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

వందరోజుల్లో తులం బంగారం అని ఎవరు చెప్పమన్నారు. ప్రజలు లంకె బిందెల కోసం ఎదురుచూడాలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు వెళ్లారా.. మేము కూడా జైలుకు వెళ్లాం.. ముఖ్యమంత్రి హుంకరిస్తున్నారు.. నేను అనుకుంటే అక్కడ ఎవరు ఉండరని అంటున్నారు.. మీరుం ఏం అనుకున్నా ఏం కాదు. చెన్నై సమావేశంలో సీఎంను నేను సమర్థిస్తూ మాట్లాడాను.. పరిపాలన అంటే పంచ్ డైలాగ్‌లు కాదు. కక్షసాధింపు లేదంటున్నారు, మా పథకాలను ఎందుకు రద్దు చేశారు అని కేటీఆర్ అన్నారు. ఫార్మాసిటీ వద్దన్నారు, ఫార్మావిలేజ్‌లన్నారు. లగచర్లలో 9నెలలు రైతులు ధర్నా చేస్తే పట్టించుకోలేదన్నారు. అధికారులను రైతులు అడ్డుకుంటే అదిమాకు ఆపాదిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

- **దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తాం**
- **2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం**

**న్యూఢిల్లీ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ ఈరోజు (మార్చి 27) ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు.

వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు.

**పాత చట్టాలను రద్దు చేస్తాం**

ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటుదారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి.

# యోగి, స్టాలిన్ మధ్య మాటల యుద్ధం

- **తమిళనాడులో ఓటు బ్యాంకు ప్రమాదంలో పడటంతో భాషా వివాదం**
- **ఒకరిపై ఒకరు విమర్శలు**
- **యోగి తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదు: స్టాలిన్**

**నేషనల్ బ్యూరో, మార్చి 19(ప్రజాక్షేత్రం):** త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ సమయంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ల మధ్య మాటల యుద్ధం నడిచింది. యోగి తమకు పాఠాలు నేర్పడం పొలిటికల్ బ్లాక్ కామెడీలా ఉందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఓటు బ్యాంకు ప్రమాదంలో పడింది కాబట్టే స్టాలిన్ త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శలు చేశారు. వీటిపై స్టాలిన్ స్పందించారు తమిళనాడు రాష్ట్రం తమ ద్విభాషా విధానం, నియోజకవర్గాల పునర్విభజనపై న్యాయమైన, దృఢమైన స్వరాన్ని వినిపిస్తోంది. దీనిపై కలవరం చెందుతోన్న బీజేపీ తన నేతలతో రకరకాలుగా మాట్లాడిస్తోంది. విద్వేషం అంశంపై యోగిజీ మాకు పాఠాలు నేర్పాలనుకుంటున్నారా..? మమ్మల్ని వదిలేయండి. మేము ఏ భాషను వ్యతిరేకించం. కానీ బలవంతంగా రుద్దడాన్ని అంగీకరించం. ఇది న్యాయం కోసం జరుగుతోన్న పోరాటం అని కౌంటర్ ఇచ్చారు. ‘‘ప్రజల దృష్టిని మళ్లించడానికి మీరు చేస్తోన్న రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి. ఆ విషయాన్ని మీరు గ్రహించకపోవడం దురదృష్టకరం’’ అంటూ స్టాలిన్ పోస్ట్‌పై బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై స్పందించారు.

జాతీయ విద్యావిధానంలోని ఎన్ఈపీ2020 త్రిభాషా సూత్రంపై రాజకీయ దుమారం రేగుతోంది. కొత్త విధానంలో భాగంగా మూడు భాషలను విద్యార్థులు నేర్చుకోవాల్సిందేనని, అందులో రెండు భారతీయ భాషలుండాలని కేంద్ర ప్రభుత్వం అంటుండగా.. హిందీని అందరిపై రుద్దడానికే కేంద్రం దీన్ని తెరపైకి తెచ్చిందని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ విషయంలో తమిళనాడు అగ్గిమీద గుగ్గిలమవుతోంది. త్రిభాషా సూత్రంపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు. విద్యార్థులు చదువుకునే హక్కును హరించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.



# తెలంగాణలో దంచి కొడుతున్న ఎండలు

- **నిజామాబాద్ లో అత్యధికంగా 40.1 డిగ్రీల ఎండ**
- **కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# కక్ష సాధించాలనుకుంటే.. కేటీఆర్‌ను జైల్లో పెట్టేవాళ్లం!

- **డ్రోన్ ఎగరేస్తే...ఐదు వందల ఫైన్ వేసే వాళ్ళు**
- **కానీ నక్సలైట్ లు ఉండే సెల్ లో పెట్టారు**
- **16 రోజులు సెల్ లో పెట్టారు**
- **ఆ కోపాన్ని దిగమింగుకుని పరిపాలన చేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గతంలో తనపై జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. కొన్ని వ్యక్తులు సలహాలు, సూచనలు ఇవ్వడానికే సిద్ధంగా ఉంటారని, కానీ వాటిని పాటించాల్సిన బాధ్యతను అనుసరించరని విమర్శించారు. తనపై రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరించారని, అందువల్లే చంచల్‌గూడ జైల్లో అత్యంత కఠినమైన నక్సలైట్ సెల్‌లో 16 రోజులు ఉంచారని తెలిపారు. జైల్లో ఉన్న సమయంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, సెల్‌లో ట్యూబ్‌లైట్ సరిగా పనిచేయక పోవడంతో అక్కడ బల్లులు, పురుగులు వేధించేవని వివరించారు. లైట్ ఆపాలని కోరినప్పటికీ పై నుంచి ఆదేశాలొచ్చాయని తిరస్కరించారని చెప్పారు.

ఆ కఠిన పరిస్థితులను అధిగమించి, పరిపాలనను కోపం ప్రదర్శించకుండా ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు. తన ప్రమాణం స్వీకరించిన రోజు ఆసుపత్రిలో చేర్చాడు దేవుడు.. తన బిడ్డ లగ్గానికి కూడా అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు. కండిషన్ బెయిల్ మీద విడుదలై వచ్చానని, కానీ రాజకీయ కక్ష సాధింపులో తాను ఎప్పుడూ దిగజారలేదని స్పష్టంగా చెప్పారు.

గత ప్రభుత్వం తన కుటుంబంపై ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసని, తాను కక్ష సాధించాలనుకుంటే వారి కుటుంబం మొత్తం జైలులో ఉండేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ కుటుంబం కోసం జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ కూడా నెరవేరలేదని ఎద్దేవా చేశారు. తనను కించపరిచేందుకు, తనపై బూతులు మాట్లాడించేందుకు కొన్ని వ్యక్తులను ఉపయోగించినా, తాను మౌనంగా ఉండిపోయానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం

- **లోక్‌సభ పునర్విభజనపై తెలంగాణ అసెంబ్లీ ఆందోళన**
- **దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకూడదని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్**
- **నియోజకవర్గాల సంఖ్య పెంపుపై కేంద్రానికి అసెంబ్లీ తీర్మానం**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పారదర్శక సంప్రదింపులు లేకుండానే కేంద్రం ఈ కసరత్తును కొనసాగిస్తోందని సభ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, పునర్విభజన విషయంలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని, ప్రస్తుత సరిహద్దుల్లో మార్పులు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.

పునర్విభజన ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని తీర్మానంలో స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలని సభ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోకూడదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచాలని, తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు పెంచాలని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119నుంచి 153కు పెంచాలని సభ కోరింది. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు తక్షణమే చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్, సిక్కిం పునర్విభజన ఉదాహరణలను ప్రస్తావిస్తూ, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లకుండా నిర్ణయాలు తీసుకోవాలని సభ డిమాండ్ చేసింది.

ఈ తీర్మానం ద్వారా తెలంగాణ శాసనసభ, దక్షిణాది రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు బలమైన సంకేతం పంపిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఐక్యంగా నిలవాలని సూచించారు.

# మల్లారెడ్డి మాస్ స్పీచ్

- **ప్రభుత్వానికి 1100 కోట్లు వచ్చే ప్లాన్ చెప్తా అంటూ కామెడీ**
- **మేడ్చల్ నియోజకవర్గం ఇబ్బందులపై అసెంబ్లీలో వివరణ**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన హాస్యశైలితో నవ్వులు పూయించారు. పంచ్ డైలాగులతో సామాజిక మాధ్యమాల్లో తరచూ ట్రెండింగ్‌లో ఉండే మల్లారెడ్డి, తాజాగా అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ ఆసక్తి రేకెత్తించాయి. ఈరోజు శాసనసభలో మాట్లాడుతూ, “నేను రెండు ముఖ్యమైన విషయాలు చెప్పాలనుకుంటున్నాను. ఒకటి ప్రభుత్వానికి రూ. 1100 కోట్లు లాభం వచ్చే అంశం, రెండోవది మా మేడ్చల్ నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి” అని మల్లారెడ్డి అన్నారు. ఇది విన్న అసెంబ్లీ సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. స్పీకర్ మైక్ ఆఫ్ చేసి రెండు వద్దు, ఒక్కదానికే అనుమతి అని సూచించారు.

దీంతో మల్లారెడ్డి తన నియోజకవర్గ పరిస్థితిని వివరించడం ప్రారంభించారు. మా మేడ్చల్ నియోజకవర్గానికి దిష్టి తగిలింది. 61 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం అయ్యాయి. పదేళ్ల రిజర్వేషన్ల విధానం తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఐదేళ్లలోనే అన్ని రద్దు చేసింది. దయచేసి ఇదే రిజర్వేషన్ కొనసాగించాలి. మమ్మల్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయొద్దు అంటూ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మల్లారెడ్డి ఇప్పుడు ప్రభుత్వానికి లాభం చేకూరే విషయం చెబుతాను అని ప్రారంభించగానే స్పీకర్ మళ్లీ అడ్డుకున్నారు. దీంతో సభలో మరికొంత హాస్యరసం నెలకొంది. మల్లారెడ్డికి ప్రసంగం పూర్తి చేసే అవకాశం లేకపోయినప్పటికీ, ఆయన మాటలు అసెంబ్లీని కాసేపు ఉల్లాసంగా మార్చాయి

# అసెంబ్లీలో అవయవదానం బిల్లు.. కేటీఆర్, హరీష్‌రావు రియాక్షన్ ఇదే..

- **చివరి రోజు అవయవ దానం బిల్లు**
- **బిల్లును ప్రవేశపెట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**
- **బిల్లుకు మద్దతు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు**
- **ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీలో చేర్చాలని హరీష్ సూచన**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు అవయవ దానం బిల్లును ప్రవేశ పెట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అవయవ దానానికి ముందుకొచ్చారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రకటించారు. సంబంధిత బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ‘‘మనం ప్రజా ప్రతినిధులం.. అందరికీ ఆదర్శంగా నిలవాలి. నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై చైతన్యం తేవాలి’’ అని కేటీఆర్ అన్నారు.

రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాపతినిధులుగా అందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంలో పార్టీ అందరి తరపున తాను మాట్లాడటం లేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఒక రోజు ప్రోగ్రామ్ పెట్టాలని.. అవయవదానం పత్రంపై ఎమ్మెల్యేగా తాను మొదటి సంతకం పెడతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే బిల్లుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. “ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీ లో చేయండి. అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వ లాంఛనాల తో చేస్తే బాగుంటుంది. ఆ గౌరవం కోసం అయినా అవయవ దానం కి ముందుకు వస్తారు.” అని సూచించారు.

# తెలంగాణ పరిశ్రమల అభివృద్ధిపై అసెంబ్లీలో వేడివేడి చర్చ

- **ఫార్మా సిటీకి ప్రతిపక్షాల అడ్డంకులు – మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు**
- **బీఆర్ఎస్ భూసేకరణ విధానం పై మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర రాజకీయ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడంలో తపమంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కుట్ర?**

కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు.

**ఫార్మాసిటీపై కోమటిరెడ్డి ఘాటు విమర్శలు**

అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# ఎస్ఆర్‌హెచ్‌ను చెడుగుడు ఆడుకున్న లక్నో..

- **సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం**
- **5 వికెట్ల తేడాతో గెలుపు**
- **23 బంతులు మిగిలి ఉండగానే లక్నో విక్టరీ**
- **16.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసిన లక్నో.**



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** ఐపీఎల్ 2025లో భాగంగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఘన విజయం సాధించింది. 191 పరుగుల లక్ష్యాన్ని 23 బంతులు మిగిలి ఉండగానే ఛేధించింది. 16.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్నో 193 పరుగులు చేసి గెలుపొందింది. గతేడాది ప్రతీకారాన్ని ఈ మ్యాచ్‌లో తీర్చుకుంది లక్నో జట్టు. మరోవైపు.. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బౌలర్లను పూరన్ ఓ ఆట ఆడుకున్నాడు. కేవలం 26 బంతుల్లోనే 70 పరుగులు సాధించాడు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 సిక్సులు, 6 ఫోర్లు ఉన్నాయి. మరో బ్యాటర్ మిచెల్ మార్ష్ కూడా చెలరేగాడు. 31 బంతుల్లో 2 సిక్సులు, 7 ఫోర్లతో 52 పరుగులు చేశాడు. ఆ తర్వాత రిషబ్ పంత్ (15), అబ్దుల్ సమద్ (22), డేవిడ్ మిల్లర్ (13) పరుగులు చేశాడు. సన్ రైజర్స్ బౌలింగ్‌లో కమిన్స్ 2 వికెట్లు పడగొట్టాడు. షమీ, జంపా, హర్షల్ పటేల్ తలో వికెట్ తీశారు.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్లు అనుకున్నంత పరుగుల రాణించలేక పోయారు. మొదటి మ్యాచ్‌తో పోల్చితే ఈ స్కోరు చాలా తక్కువ. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ పై ఆశలు పెట్టుకున్న ఆరెంజ్ ఆర్మీ.. ఈ మ్యాచ్‌లో నిరాశపరిచారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ (47), నితీష్ కుమార్ రెడ్డి (32), అనికేత్ వర్మ (36), క్లాసెన్ (26), కమిన్స్ (18), హర్షల్ పటేల్ (11) పరుగులు చేశారు. మరోవైపు.. లక్నో జట్టు అద్భుత బౌలింగ్ చేసింది. శార్దూల్ ఠాకూర్ కీలకమైన 4 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత అవేశ్ ఖాన్, దిగ్వేష్ రాఠి, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్ తలో వికెట్ తీశారు.



# ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియ వెంటనే నిలిపివేయాలి



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** ప్రక్రియను వెంటనే ఆపాలని పేర్కొన్నారు. “మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు, ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది” అని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలను గుర్తు చేశారు. నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్యభరితమైన జీవజాతులు ఉన్నాయన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు ఎన్నికలు నిర్వహించాలి

- **బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు**
- **యాజమాన్యం, అధికారులు కుమ్మక్కుతోనే ఎన్నికలు వాయిదా**



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** సిర్పూర్ పేపర్ మిల్లుకు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అసెంబ్లీలో అడిగారు. యాజమాన్యంతో కొంత మంది అధికారులు కుమ్మక్కై ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన మాట్లాడారు. ‘‘రాష్ట్రంలో సగటున రోజుకు 70 రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా.. 20మంది వీటిలో చనిపోతున్నారు. మన సోదరి, యువ ఎమ్మెల్యే కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారుల పక్కన ట్రామాకేర్ సెంటర్లు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని తక్షణమే ట్రామాకేర్ సెంటర్‌కు తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. వీటిలో అన్ని రకాల సర్జన్లను అందుబాటులో ఉంచాలి. ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఉంది. వీటికి అనుసంధానంగా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని పాల్వాయి హరీశ్‌బాబు కోరారు.

## అధికారులకు వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కవులు రైతుల సంఘం నాయకులు

**ఏలూరు జిల్లా,మార్చి 27 (ప్రజాక్షేత్రం):**కౌలురైతు బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన నూతన కౌలు రైతుల చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు పి. సోమశేఖర్,కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొంత కృష్ణతదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం, యర్రగుంట్లపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు అందజేయాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 మంది పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇందులో 90 శాతం మంది కౌలురైతులేనని గుర్తింపు కార్డులు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఏడు లక్షలు నష్ట పరిహారం పొందలేకపోతున్నారు.దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. భూయజమాని ప్రమేయం లేకుండా నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేస్తే ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుల కుటుంబాలకు కనీసం ఎక్స్ గ్రేషియా వచ్చే అవకాశం ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న కౌలుకుటుంబాలను పరామర్శించి సొంతంగా ఆర్థిక సహకారం చేశారన్నారు .ఈ 10నెలల కాలంలో ప్రతిరోజు ఏదో ఒక మూల కౌలురైతుల ఆత్మహత్య జరుగుతుంటే కనీస పరామర్శించే పరిస్థితి కూడా లేకుండా పోయిందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే నాటికి ఆర్డినెన్స్ రూపంలోనైనా నూతన కౌలు తీసుకొచ్చి కౌలురైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంగా రామచంద్రారెడ్డి,కౌలురైతుల సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి కుప్పాల సురేష్ ఉమ్మడి శ్రీను ,జూట్రూ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## రామసింగవరం పంచాయతీ ఉప సర్పంచ్ గా బండ రమేష్ ఎన్నిక

**ఏలూరు జిల్లా,మార్చి 27 (ప్రజాక్షేత్రం):**పెదవేగి మండల పరిధిలోని రామసింగవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింది.రామసింగవారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా బండారు రమేష్ ఎన్నికయ్యారు.రమేష్ ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి షరీఫ్ తెలిపారు.ఈ మేరకు గ్రామ సర్పంచ్ అడపా నాగ వెంకట శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి సి హెచ్ వెంకటేశ్వరరావు చేతుల మీదగా షరీఫ్ ఉప సర్పంచ్ రమేష్ కి అధికారిక ధ్రువ పత్రాన్ని అందించారు.



## వెలువర్తి గ్రామంలో దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ

**వలిగొండ,మార్చి 27(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి గురువారం రోజున దేవస్థానం ఆవరణలో దేవాలయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని,శ్రీరామనవమి శ్రీ వెంకటేశ్వర కళ్యాణం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించి దేవాలయ ప్రతిష్టను పెంచాలని అన్నారు. అనంతరం చైర్మన్ గంజి అశోక్,డైరెక్టర్లుగా ఎడవల్లి శివలక్ష్మి,రవ్వ నరేందర్, కాల్వల లింగస్వామి,మల్లం హరిప్రసాద్,ఆదిత్య శర్మలతో ప్రమాణం స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తిస్వామి,గ్రామ మాజీ సర్పంచ్ పసల అన్నామేరీ శౌరి,మాజీ ఎంపీటీసీ ఎడవల్లి సత్యమ్మ యాదయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు

**వలిగొండ,మార్చి 27(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పోలేపల్లి బాలమ్మ కుటుంబ సభ్యులకు తన తల్లి దండ్రులు,కీర్తిశేషులు పైళ్ల సత్యనారాయణ రెడ్డి రమణమ్మ గార్ల జ్ఞాపకార్థం, వారి కుమారుడు కోడలు శ్రీ పైళ్ల వెంకటరెడ్డి శాలిని దంపతులు,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి,వరకాంతం రాజేందర్ రెడ్డి,మారోజు పాండురంగయ్య,పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణ యురెడ్డి, మంచోజు పరిపూర్ణాచారి,మొగిలిపాక నరసింహ,ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు పోతే గాని మా సమస్యను పట్టించుకోరా.!

- మంథని-పెద్దపెల్లి ప్రధాన రహదారిపై బైఠాయించిన రాజాపూర్ గ్రామస్తులు.
- ఓసిపి2 బ్లాస్టింగ్ వల్ల బండరాళ్లు పడుతున్నాయని ఆందోళన.



**రామగిరి,పెద్దపల్లి,మార్చి27(ప్రజాక్షేత్రం):**మా ఇండ్లపై బండ రాళ్లు పడి ప్రాణాలు పోతే గానీ మా సమస్యను పట్టించుకోరా అంటూ రామగిరి మండలం రాజాపూర్ గ్రామస్తులు పెద్దపల్లిమంథని ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు.సింగరేణి అర్జీ3, ఓసిపీ2 ఉపరితల గనిలో తీవ్రమైన బ్లాస్టింగ్ వల్ల రాజాపూర్ గ్రామంలో బండరాళ్లు పడుతున్నాయని దాంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓసిపి2 బ్లాస్టింగ్ తీవ్రత మూలంగా గనిలో నుండి పెద్ద పెద్ద బండరాళ్లు ఇండ్లపై పడడమే కాకుండా ఇంటి ముందు నిలుచున్న ఒక మహిళకు గాయం అయిందన్నారు.జిల్లా కలెక్టర్ సింగరేణి అధికారులకు మా సమస్యలు చెప్పుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు.బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు కూలుతుంటే ఇవి డిసెంబర్ నెలలో వచ్చిన భూకంపం వల్ల కూలాయని అధికారులు నివేదిక ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణి అధికారులు, పై అధికారులకు తప్పుడు సమాచారాన్ని ఇస్తూ తమ సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.సమస్యను పరిష్కరించి తగిన నష్ట పరిహారం ఇవ్వకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని సింగరేణి అధికారులను మా గ్రామంలోకి రానీయమని హెచ్చరించారు.సింగరేణి సంస్థ లాభాలనే పరమావధిగా భావిస్తూ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల రాజాపూర్ ప్రజలు మరణించే పరిస్థితి దాపరించిందన్నారు.వెంటనే సింగరేణి బ్లాస్టింగ్ ను పూర్తిగా నిలిపివేయాలని,ఒకవేళ అలా కాని పక్షంలో రాజాపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో నిర్వాసిత గ్రామంగా ప్రకటించి రాజాపూర్ ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు.గంటకు పైగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడంతో వాహనాలు భారీ ఎత్తున నిలిచిపోయాయి.

# మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టండి.



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజాక్షేత్రం):**షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ బస్ స్టేషన్ పక్కన ఉన్న మరుగుదొడ్డి పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరుకున్నది, నాగర్ గూడ, బస్ స్టేషన్ కు బస్సుల నిమిత్తం ఆయా గ్రామాల మహిళలు, బస్సులు నిమిత్తం వస్తుంటారు. కానీ మరుగుదొడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, దూర ప్రాంతాలకు వెళ్లేవారు మరుగుదొడ్లు లేక ఉన్న మరుగుదొడ్లు, మరమ్మతులు చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయా గ్రామాల మహిళలు ఆర్టీసీ అధికారులపై గజమెత్తుతున్నారు. మహిళలు నాగర్ కూడా బస్ బస్ స్టేషన్ కు ఆయా గ్రామాల నుంచి వస్తున్నప్పటికీ ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరిన తము అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ఈ విషయం ఆర్టీసీ అధికారులకు తెలిసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం విడ్డూరమని ఆయా మారుమూల గ్రామాల మహిళలు ఆర్టీసీ అధికారులపై తీవ్ర ధ్వజమెత్తు తున్నారు. వారు పడే కష్టాలు ఆర్టీసీ అధికారులకు తెలిసినప్పటికీ ఎందుకు మరమ్మతులు చేపట్టడం లేదో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా శిథిలా వ్యవస్థకు చేరుకున్న మరుగు మరుగుదొడ్డిని పునర్నిర్మానం చేపట్టి మహిళలను ఆదుకోవాలని ఆర్టిసి అధికారులను మహిళలు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదం.

- ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి.
- ముత్తారంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ సన్నాహక సమావేశం.

**ముత్తారం,పెద్దపల్లి,మార్చి27(ప్రజాక్షేత్రం):**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదం ఉద్దేశ్యమని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్,మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.ఏఐసీసీ,టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిలుపు మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి,దుద్దిల్ల శ్రీను బాబు లు మాట్లాడారు.మహాత్మాగాంధీ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని అన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.కేంద్రంలోని అమిత్ షా మరియు బీజేపీ ప్రభుత్వం,రాజ్యాంగాన్ని,రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని వారి ఆదేశాల అనుసారం నాయకులు కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ పాదయాత్రతో ప్రజలకు బీజేపీ కుట్ర రాజకీయాల గురించి వివరించాలని నాయకులను కోరారు.ముత్తారం మండల కేంద్రంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్,మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు,సింగిల్విండో చైర్మన్ యాదగిరి రావు,మాహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా కాంగ్రెస్ పార్టీ,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంధకారంలో నాగర్ గూడ బస్ స్టేషన్ మరమ్మత్తు చేయండి.



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజాక్షేత్రం):**ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల క్షేమాల గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని దీంతో, ప్రతిరోజు ఎండలో బస్సుల కోసం నిలబడి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆర్టీసీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదని, వేసవికాలంలో భానుని ప్రతాపానిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ బస్టాండ్ లో చోటుచేసుకుంది, ప్రతి రోజు నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి షాద్ నగర్, రాజేంద్రనగర్, వికారాబాద్, బస్సులు నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి వస్తుంటాయి, బస్ స్టేషన్ మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి వారు చేరుకునే స్థలాలకు ప్రయాణం చేస్తుంటారు. గురువారం ప్రజాక్షేత్రం విలేకరితో ప్రయాణికులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో మారుతూ ఉన్నప్పటికీ కనీసం బస్ స్టేషన్ శిధిలావస్థకు చేరినప్పటికీ, ఆర్టీసీ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఈ బస్ స్టేషన్ మరమ్మత్తులు చేయకపోవడం విడ్డూరమని ఆయా గ్రామాల ప్రయాణికులు ప్రభుత్వంపై ధ్వజమెతుతున్నారు. చిన్నపిల్లల నుండి ముసలి వారి వరకు బస్సుల నిమిత్తం మండుటెండలో నిలబడి అనేక ఇబ్బందులు పడుతున్నామని దీంతో ఆర్టీసీ అధికారులకు పట్టింపులు లేవా, అని ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని నెలల నుండి నాగర్ కూడా బస్టాండ్ మరమ్మత్తుల లో ఆమడ దూరంలో ఉన్న ఆర్టీసీ అధికారులు, బస్సులపై ఎక్కుతున్న ప్రయాణికులు వద్ద టికెట్లపై చూపిస్తున్న మమకారం బస్ స్టేషన్ మరమ్మతుల్లో ఎందుకు చూపించడం లేదు అని ఆర్టీసీ అధికారులపై మండి పడుతున్నారు, కనీసం నాగర్ గూడ బస్ స్టేషన్ మరమ్మత్తులు చేయకపోవడంతో అది స్మశాన వాటిక మారిందని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు కొంత మంది గత కొన్ని సంవత్సరాలుగా నాగర్ కూడా బస్ స్టేషన్ శిథిలా వ్యవస్థకు చేరుకున్న కున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరించడంలో ముందంజలో ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఈ స్థితిలో వ్యవస్థకు చేరుకున్న నాగర్ గూడ బస్ స్టేషన్ మరమ్మతులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని రాజకీయ నాయకుల ను నాగర్ గూడ బస్ స్టేషన్ కి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు



**జోగులాంబ గద్వాల, మార్చి 27(ప్రజాక్షేత్రం):**జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్10,రిఫ్లెక్ట్ జాకెట్స్ 10,బ్రీత్ అనలైసర్స్ 09, బొల్లార్డ్స్ 50,బాటమ్స్ 20, రేడియం టేప్ రోలర్స్ 25 పరికరాలను జిల్లా ఎస్పీ ఈ రోజు జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు, అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు.గతం లో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మధ్యం సేవించిందా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు . కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి,ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్,ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్

**ఖమ్మం,మార్చి 27(ప్రజాక్షేత్రం):**ఖమ్మం కార్పొరేషన్ లోతెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిపారసు మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చీకత్స పొందిన లబ్ధిదారులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనా చెక్కును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 8 వ డివిజన్, బాలపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు బానోత్ రాధకు డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ రూ.55 వేల చెక్కును అందచేశారు.నిరుపేదలు ఇటువంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ పల్లి పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్.

**శంకర్ పల్లి మార్చి 27(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో రాయాలని సూచించారు. విద్యార్థుల భోజనశాల, వంటగదిని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధురవాణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# తుండుపల్లి జాతీయ రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

**ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి:సిఐటియు**

**శంషాబాద్,మార్చి 27(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని తొండుపల్లి జాతీయ రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ మాట్లాడుతూ గత ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫల మైందని అన్నారు.ఆశ వర్కర్ల డిమాండ్లపై చలో హైదరాబాద్ కార్యక్రమం చేయడానికి వెళితే ఆశ వర్కర్లను ప్రభుత్వం ఎక్కడికక్కడ అరెస్టులు చేసి విచ్చలవిడిగా లాఠీచార్జ్ చేసి ఆశా లను దారుణంగ కొట్టించడం ఎంతవరకు సమంజసమని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వం వాళ్ల డిమాండ్లను నెరవేర్చకపోగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా ప్రభుత్వం మొండికేసి ప్రశ్నించే గొంతును నొక్కిన ఈ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని అన్నారు. నిజంగా ప్రభుత్వం కార్మికులకు పేదలకు సరియైన సేవలు అందించాలంటే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని,గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇంటి స్థలం చూపించకుండా రామోజీ ఫిలిం సిటీ లో ఇచ్చిన ఇంటి స్థలాలను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి ఈ ప్రభుత్వం కట్టబెట్టింది తీరా ప్రభుత్వాన్ని మా పట్టాలకు స్థలాలు చూపెట్టాలని అడిగితే అతి దారుణంగా ఇల్లు లేనటువంటి పేద ప్రజలను లాఠీచార్జ్ చేసి పోలీసులచే కొట్టించందని అన్నారు.ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వ మా లేదా పెద్దోళ్ల ప్రభుత్వమా అని ప్రశ్నించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి పేదలకు ఇచ్చినటువంటి ఇంటి పట్టాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇవ్వాలని అలాగే ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు ఇన్సూరెన్స్, ఈఎస్ఐ,పీఎఫ్,పర్మెంటు తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజాల రుద్ర కుమార్,శంషాబాద్ మండల సిపిఎం పార్టీ కన్వీనర్ కేవై ప్రణయ్,ఆశా వర్కర్ల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి సునీత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్,సునంద రాములు, రెహానా తదితరులు పాల్గొన్నారు.



## ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**కొండాపూర్,మార్చి 27 (ప్రజాక్షేత్రం):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదంగా ఉందని, తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డిలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవీణ్ మరణం అనేక అనుమానాలకు దారి తీస్తుందని, తమ కుటుంబ సభ్యులు క్రైస్తవ పాస్టర్లు పేర్కొంటున్న విధంగా ఇది ఆత్మహత్య కాదు హత్యేనని చెప్పిన దానిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు. క్రైస్తవులపై దాడులు అరికట్టాలని అన్నారు. మతం వ్యక్తిగత విశ్వాసం లాగా ఆయన భావించి క్రిస్టియన్ మతాన్ని స్వీకరించాడని, వివిధ టీవీ డిబేట్ లలో తన మత లోని మంచి అంశాలను చెబుతూనే సమాజంలో జరుగుతున్న అనేక రకాల అవమానాలను ఎండగట్టారని చెప్పారు దళితులపై దాడులు జరిగినప్పుడు పలుమార్లు చర్చించే వాడని గుర్తు చేశారు మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉన్మాదులు ఏ మతంలో ఉన్న దేశానికి ప్రమాదమేనని అన్నారు తన ప్రసంగాల కింద అనేక రూపాలలో ఆయనను చంపుతామని బెదిరింపులము కూడా పాల్పడ్డారని అలాంటివారిని విచారించాలన్నారు. ఒక మనిషిని మరొక మనిషి చంపుకోవడం అవమానించడం కించపరచడం అనేది ఏ మతం చెబుతది అన్నారు. ప్రవీణ్ పగడాల మృతి పట్ల కేవిపిఎస్ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుందని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, కె. సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శులు బి ప్రవీణ్, ఎహ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రవీణ్ పగడాల మృతి పై చింతలపూడిలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**ఏలూరు జిల్లా,మార్చి 27 (ప్రజాక్షేత్రం ):**క్రైస్తవ బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజ నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని చింతలపూడి మండల పాస్టర్లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చింతలపూడి బోస్ బొమ్మ సెంటర్ లో నిరసన తెలిపారు.దైవ జనుడు పాస్టర్ ప్రవీణ్ హత్య జరిగినట్లు సంఘటన సూచిస్తుందని,దీని పై ప్రభుత్వం వేగ వంతమైన దర్యాప్తు చేపట్టేలా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పాస్టర్లు సువర్ణ రాజు,జాషువా,దయాకర్, స్పెయిన్స్ తదితరులు పాల్గొన్నారు.




## నాంపల్లి మోడల్ స్కూల్ లో ట్వినింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం.

**నాంపల్లి,మార్చి 27(ప్రజాక్షేత్రం):** ప్రధానమంత్రి పాఠశాల అభ్యున్నతి లో భాగంగా మోడల్ స్కూల్ పెద్దాపురంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, జెడ్ పి హెచ్ ఎస్ నాంపల్లి, జడ్పీహెచ్ఎస్ పస్నూర్, పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది,విద్యార్థులు మోడల్ స్కూల్ కి విచ్చేసి సైన్స్ ల్యాబ్ ఒకేషినల్ ల్యాబ్ ను సందర్శించి ఆనందాన్ని వ్యక్తం చేసారు. విద్యార్థులకి డప్పు దరువులతో స్వాగతం పలుకగా చాలా సంతోషాన్ని వ్యక్త పరిచారు. అదే విధంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని మంచి క్రమశిక్షణతో వుండాలని క్రమశిక్షణనే విజయానికి తొలి మెట్టనీ చెప్పారు.అనంతరం కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతున్నది దాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన జరుగుతుందని చెప్పారు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్దులకు అనేక పథకాల ద్వారా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాటలు పాడుతూ,డాన్సులు చేస్తూ వారి సంతోషాన్ని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పెద్దాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు

**నారాయణపురం, మార్చి 27(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని మహిబు మియ మాజిద్ లో రంజాన్ మాసం సందర్భంగా అషం పరుక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సయ్యద్ జంగిర్ కుమారుడు వాజిద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాజిద్ మాట్లా డుతూ నా సొంత గ్రామంలో రంజాన్ విందులో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. రాబోయే రోజుల్లో మాజిద్ కు న వంతు సహాయం చేస్తాను అన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

- విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు
- ఆత్మరక్షణకు,శారీరక దృఢత్వానికి తైక్వాండో దోహదపడుతుంది
- విజేతలకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అభినందనలు

**చండూరు,మార్చి 27(ప్రజాక్షేత్రం):**ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.ఈ నెల 23వ తేదీ ఆదివారం నాడు చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యు నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ 2025 పోటీల్లోచండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి,పతకాలను సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థుల్లో రేయాన్,మధుశ్రీ స్వర్ణ పథకాలు,అనన్య, శ్రాగ్వి, ఆదిత్య,అరవింద్ లు రజత పతకములను,రేవంత్, ఆయేషా అంజూమ్,యశ్వంత్,వీరజ్ లు కాంస్య పథకాలను సాధించారు. వీరిని గురువారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి చండూరుకు,చదువుకున్న పాఠశాలకు,కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,వారిలో ఆత్మ స్థైరాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టాల కంపులో నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల

- విద్యార్థినీలను పట్టించుకోని ఇన్చార్జి ఎస్ ఓ
- డీఈవో ఆఫీస్ కే పరిమితమై విద్యార్థుల ఆరోగ్యం గాలికి వదిలేసిన జి సి డి ఓ పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్

**నాంపల్లి,మార్చి 27(ప్రజాక్షేత్రం):**నాంపల్లి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల సమస్యలపై విలేకరులతో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు డ్రైనేజ్ లీకై స్కూల్ ఆవరణలోనే బయటకు వచ్చి విపరీతమైన దుర్వాసన వస్తున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారు.ప్రస్తుత మొత్తం పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు ప్రశాంతంగా కూర్చొని చదువుకుందాం అంటే దేవుడు వరమిచ్చిన పూజారి కరించలేదన్నట్టు నాంపల్లి కస్తూబా గాంధీ బాలికల పాఠశాల కంపు వాస్తులతో కొట్టుమిట్టాడుతుంది. అదేవిధంగా ఈ పాఠశాలలో కొన్ని తరగతి గదుల్లో రూములకు కరెంటు ఎర్త్ రావడం జరుగుతుంది మరియు విద్యాబోధన సరిగా తరగతలేదని రెగ్యులర్ ఇన్చార్జి ఎస్ ఓ ఏమి పట్టించుకోక పోవడంతో విద్యార్థుల గోడు వినే నాధుడు కరువయ్యాడు ఆవేదన వ్యక్తం చేయడం జరిగినది.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల జిల్లా విద్యాశాఖ అధికారి జి సి డి ఓ ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్ట వ్యవహరించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రాణాలు మరియు విద్యార్థుల చదువులు ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థు జీవితాలతో*కష్టాల కంపులో నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థీనీలు పట్టించుకోని ఇన్చార్జి ఎస్ ఓ, డిఈవో ఆఫీస్ కే పరిమితమై విద్యార్థుల ఆరోగ్యం గాలికి వదిలేసిన జి సి డి ఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## నాగారం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**నాగారం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ**

**వలిగొండ,మార్చి 27(ప్రజాక్షేత్రం):**భువనగిరిజిల్ల, వలిగొండ మండల పరిధిలోని నాగారంలో పాఠశాలను, ఎంఈఓ సుంకోజు భాస్కర్ సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.విద్యార్థులను అభినందిస్తూ ఏడవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ అందజేశారు.భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని ఉన్నత విద్యను అభ్యసించుకోవాలని అన్నారు.విద్యకు ఆటలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి ఉపాధ్యాయులు,గులాల జిలాని , స్వామిరాజు,ఉపాధ్యాయునీలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు.

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.**

**కొండాపూర్,మార్చి 27 (ప్రజాక్షేత్రం ):**జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అని,రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని, ఇస్లామిక్ క్యాలెండర్లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే భోజనమే ఇఫ్తార్ అని అన్నారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా పోలీసులకు 'దావత్ఇఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని,ఉపవాస దీక్ష ను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంబడి అదనపు.ఎస్పీ ఎ.సంజీవరావ్,నయిమోద్దీన్ ఇన్స్పెక్టర్స్,ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ,ఆర్.ఐ. రామ రావ్,ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల రాయితీ రుణాల చెక్కు అందజేసిన ఎంపీడీవో

**భీంగల్,మార్చి27(ప్రజాక్షేత్రం):** భీంగల్ మండలంలోని బెజ్జోరా గ్రామానికి చెందిన కూనే నరేష్ కు 2023 24 ఆర్థిక సంవత్సరంలో దివ్యాంగుల రాయితీ రుణాల కిరాణా అండ్ జనరల్ స్టోర్ యూనిట్ రూ.50 వేయిల సబ్సిడీ మంజూరు కాబడిన చెక్కును గురువారం ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ స్వర్ణలత,ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద పాల్గొన్నారు.




## నేరాల నియంత్రణకు సి.సి కెమెరాలు దోహదపడతాయి:ఎస్సై జి మహేష్

**భీంగల్,మార్చి27(ప్రజాక్షేత్రం):** భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సి.సి.కెమరాలను భీంగల్ ఎస్సై జి.మహేష్ ప్రారంభించారు.నేరాల నియంత్రణకు సి.సి కెమరాలు దోహదపడుతాయి అని, సి.సి కెమరాల ఏర్పాటు వల్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్ష పడేలా చేయవచ్చు అని తెలిపారు.భీంగల్ మండలంలోని అన్ని గ్రామాలలో సి.సి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.



## రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్లు.. నిరుపేద జర్నలిస్టులకు 50గజాల ఇంటి స్థలం

**ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ ఉగాది సంబురాల్లో డా.కంచర్ల సంచలన ప్రకటన**

**విశాఖపట్నం,మార్చి 27(ప్రజాక్షేత్రం):** విశాఖలోని మీడియాలో పనిచేసి 60ఏళ్లు నిండిన రిటైర్డ్ జర్నలిస్టులకు రూ.4వేలు పెన్షన్.. నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు తమ రియలెస్టేట్ సంస్థ వేసే వెంచర్లలో ప్రతీ ఉగాదికి 10 మందికి 50గాజాల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత డా.కంచర్ల అచ్యుతరావు సంచలన ప్రకటన చేశారు. గురువారం ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ ఉగాది సంబురాల్లో డా. కంచర్ల అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉగాది ఉత్సవాల్లో ఆయన ప్రశంగించారు. సమాజంలో ఏ విషయమైనా బయటకు తెలియాలంటే ఒక్క జర్నలిస్టు వలన మాత్రమే అధి సాధ్యపడుతుందన్నారు. జర్నలిస్టులు లేని సమాజం ఊహకు కూడా అందదన్నారు. ఎక్కడైతే ఒక వర్కింగ్ జర్నలిస్టు పూర్తిస్థాయిలో పనిచేస్తాడో అక్కడ సమస్త సమాచారం ప్రజలకు తెలుస్తుందన్నారు. జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం పనిచేసి 60ఏళ్లు దాటిన రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని.. నేటి వరకూ ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదాన్నారు. అటాంటి రిటైర్డ్ జర్నలిస్టులకు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి నెలకు రూ.4వేలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఏ జర్నలిస్టుకైనా అవసరం ఉన్న సమయంలోనే మనం సహాయ పడితే అది వారికి ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టులంటే నాకు అత్యంత గౌరవం, ఇష్టమని.. జర్నలిస్టుకి చేసే సహాయం సమాజానికి చేసినట్టుగానే తాను భావిస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులంతరికీ ఆరోగ్యపరంగా కావాల్సిన హెల్త్అండ్ ఇన్స్యూరెన్స్ కూడా తాను చేయించానికి ముందుకి వచ్చినట్టు చెప్పారు. జర్నలిస్టులకి కష్టం అంటే సహాయం చేయడానికి సాటి జర్నలిస్టు ముందుకి రావాలని పిలుపునిచ్చారు. ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ, అసోసియేషన్ఏర్పాటు చేసిన దగ్గర నుంచి జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు. త్వరలోనే అసోసియేషన్ కు సొంత ప్రెస్ క్లబ్ భవనం పూర్తవుతుందన్నారు. రానున్నరోజుల్లో కూడా రాజీలేకుండా జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తామన్నారు. అదే విధంగా అడిగిన వెంటనే కాదనకుండా.. లేదనకుండా ఉగాది సంబురాలకు ఇతోధికంగా సహాయం అందించిన డా.కంచర్ల సేవా నిరతిని కొనియారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఎన్ఎన్ఎన్ నగరంలో ఒక జర్నలిస్టు చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆయనకు సహాయం చేయాలని అభ్యర్థించగా.. వివరాలు ట్రస్టు కార్యాలయంలో తెలియజేయాలని.. తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు, కార్యవర్గం డా .కంచర్ల అచ్యుతరావును భారీ పూలమాలలు, పూల వర్షం, జర్నలిస్టుల కరతాళ ధనుల మధ్య ఘనంగా సన్మానించి సత్కరించారు. డా.కంచర్ల సేవలను, జర్నలిస్టులకు, కళాకారులకు తోడుగా నిలిచే విధానాన్ని, ఆయన అందించే సహాయ సహకారాలను కెడబ్ల్యూజేడబ్ల్యూఏ ఉపాధ్యక్షులు పి.బాలభాను (ఈరోజు బాలు) చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, వైద్యులను డా.కంచర్ల ఘనంగా సత్కారించారు. చివరిగా జర్నలిస్టులకు ఉగాది కిట్లను డా.కంచర్ల వితరణ చేశారు. ఉగాది సంబురాల్లో చిన్నారులు చేసిన నృత్యాలు, డా.కంచర్ల అచ్యుతరావు పై స్పెషల్ మ్యూజికల్ సాంగ్, ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ ఆవిర్భావం నుంచి చేస్తున్న కార్యక్రమాలపైనా ప్రత్యేకంగా తయారు చేసి ఏవీ విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చందు, యర్రానాగేశ్వరావు, వివిఎస్ఆర్, బంటయ్య తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలకు సర్వం సిద్ధం ఈశ్వర్ చౌదరి

- అతిథులు,అతిరథ మహారదులకు ఆహ్వానం
- సకుటుంబ సపరివార సమేతంగా హాజరవ్వాలని జర్నలిస్టు సభ్యులందరికీ విన్నపం

**విశాఖపట్నం,మార్చి 27(ప్రజాక్షేత్రం):** తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది వేడుకలు 29 3 2025 న ఘనంగా నిర్వహించేందుకు తెలుగు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర బృందం నిర్ణయించింది అందుకు కావలసిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి అందులో భాగంగా ఇప్పటికే అతిధులు గా రావాలని నగరంలోని ప్రముఖులకు ఆహ్వానాలు అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ 29 మార్చి 2025న విశాఖ రైల్వే స్టేషన్ రోడ్డు నందుగల థి రాయల్ ప్యాలెస్ నందు విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ప్రముఖులను అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని ఉదయం 9 గంటల నుండి అనేక సాంస్కృతి కార్యక్రమాలు పంచాంగ పఠనం సంకీర్తనలు ప్రత్యేక వినోద కార్యక్రమాలతో అందరినీ ఆనందం చేయడానికి సర్వం సిద్ధమైందని అంతేకాకుండా ప్రముఖ జర్నలిస్టులకు విశిష్ట పురస్కారాలు అందిస్తామని తెలియజేస్తూ ఉదయం అల్పాహారం వెల్కమ్ డ్రింక్ తో పాటు ఉగాది సాంప్రదాయ ప్రత్యేక భోజన ఏర్పాట్లు పూర్తయ్యాయని దీన్నే ఆహ్వానంగా భావించి జర్నలిస్ట్ సభ్యులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.




## మృతురాలి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ,మార్చి 27(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రాపాక గ్రామానికి చెందిన కందుల ముత్తిలింగమ్మ అకస్మాత్తుగా మరణించారు, వారి కుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5 వేల అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ల రాపాక గ్రామ ప్రముఖులు యువత పాల్గొన్నారు.



# గ్రామాలలో ప్రభుత్వ గ్రామ కంఠ భూములను కాపాడాలి

- అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందించాలి
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి
- సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



**చండూరు,మార్చి 27(ప్రజాక్షేత్రం):** చండూరు మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ప్రభుత్వ గ్రామ కంఠ భూములు కబ్జాకు గురవుతున్నాయని ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో సర్వే చేసి ఆ భూములను కాపాడాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వే దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు , వృద్ధాప్య పింఛన్ , ఇందిరమ్మ ఇల్లు , ఇండ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక లబ్ధిదారునికి అందించాలని కోరారు. గ్రామాలలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం లేక గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో పల్లె వెలుగు బస్సులు నడిపి నిలిపివేసిన ప్రతి గ్రామానికి బస్సులను పునరుద్ధరించాలని ఆయనడిమాండ్ చేశారు. మండలంలోని అన్నిగ్రామాలకు మరో మండలానికి లింకు రోడ్ల నిర్మాణం ,నూతనంగా బీటు రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించారు . ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన నుండి ఎంతోమంది రైతులకు రైతు భరోసా రాకపోవడంతో ప్రైవేట్ వద్దు వ్యాపారల వద్ద అప్పుచేసి రైతులు పంట సాగు చేసుకుంటున్నారని తెలిపారు.పెండింగ్లో ఉన్న రైతు భరోసా,రెండు లక్షల రుణమాఫీ వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామాలలో మంచినీటి ఎదడి తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు . ప్రభుత్వ గ్రామకంఠ భూములను మండలంలోని ఏ గ్రామంలో అయినా ఎవరైనా కబ్జా చేస్తే ఊరుకోబమని ఆయన అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం,ఈరటి వెంకటయ్య, స్వామి,బల్లెం వెంకన్న,రాజు, బుర్కల రామలింగం,బుర్కల నాగేష్,బొమ్మరగోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు పండ్లు చిల్లర వర్తకుల పేదలపై దాడులు ఆపాలి

- పీతల మూర్తిపై జనసేన చర్యలు తీసుకోవాలి
- విశాఖ తోపుడు బండ్లు,చిల్లర వర్తకుల కార్మిక సంఘం




**విశాఖపట్నం,మార్చి 27(ప్రజాక్షేత్రం):** వీధి విక్రయదారుల రక్షణకు 2014లో కేంద్ర ప్రభుత్వం స్ట్రీట్ వెండర్స్ చట్టం తీసుకొచ్చిన నగరంలోని తోపుడు బండ్ల కార్మికులను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వేధిస్తున్నారని విశాఖ తోపుడు బండ్లు,చిల్లర వర్తకుల కార్మిక సంఘం కార్యదర్శి సింహాచలం మండిపడ్డారు. గురువారం జగదాంబ జంక్షన్, సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తోపుడు బండ్ల కార్మికులపై మొదటగా దాడులు ప్రారంభించిందన్నారు. దానిలో భాగంగా పెందుర్తిలోని రైతు బజార్ వద్ద తొలగింపులు, మధురవాడ రైతు బజారు, చిన్న వాల్తేర్ కోటక్ స్కూల్, సిరిపురం జంక్షన్, మద్దిలపాలెం ఆర్టీసీ సిటీ డిపో, పెద్ద వాల్తేర్ పోలమాంబ టెంపుల్ రోడ్డు, పూర్ణా మార్కెట్ అనేక చోట్ల తొలగింపులు ప్రారంభించారని చెప్పారు. స్థానిక 22వ వార్డులో జనసేన కార్పొరేటర్ గా గెలిచిన పీతల మూర్తి పిఠాపురం కాలనీలోని మొత్తం తోపుడు బండ్లు కార్మికులను, వారానికి రెండు గంటలు వ్యాపారం చేసుకునే సంత వ్యాపారస్తులను తొలగించడానికి తప్పుడు సమాచారంతో హైకోర్టుకు వెళ్లి ఆర్డర్ తీసుకొచ్చారని విమర్శించారు. పేద ప్రజల కోసం నా జీవితం అంకితం, వారి కోసం పోరాడుతున్నాను, అన్యాయాన్ని ప్రశ్నిస్తాను, అందుకే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పేదల జీవితాలతో ఆడుకుంటున్న పీతల మూర్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తక్షణం జనసేన పార్టీ నుండి పీతల మూర్తి యాదవ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టానికి లోబడి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 137, 151 విడుదల చేసి తోపుడుబండ్లు చిల్లర వర్తకులకు రక్షణ కల్పించాలని చెప్పిందన్నారు. ఈ చట్టానికి లోబడి 2018లో టౌన్ వెండింగ్ కమిటీ ని జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా యూ.సి.డి అధికారులు నగరవ్యాప్తంగా సర్వే చేసి తోపుడు బండ్లు కార్మికులను గుర్తించి స్ట్రీట్ వెండింగ్ గుర్తింపు కార్డులు ఇచ్చారన్నారు. వీరికి రక్షణ కల్పిస్తు వెండింగ్ జోన్లు ఏర్పాటు చేశారన్నారు. చట్టం ప్రకారం ఏర్పాటుచేసిన వెండింగ్ జోన్లలోని బోర్డులను తొలగించిన జోన్ 3 కమిషనర్ ని కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చల్లని వర్తక సభ్యులు కూడా పాల్గొన్నారు.

## రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ ఏవో



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవో ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్.సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోని ఎవరైనా లంచం డిమాండ్ చేసేఏత్ ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు

## మొబైల్ వాడకాన్ని తగ్గించి, పుస్తక పఠనాన్ని పెంచాలి.

**అన్నా యూనివర్శిటీ ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ హెచ్.ఓ.డి. డా. కే. ఎలాంగో**

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** మొబైల్ వాడకాన్ని తగ్గించి, పుస్తక పఠనాన్ని పెంచాలని అన్నా యూనివర్శిటీ (చెన్నై) రిటైడ్ ప్రొఫెసర్, ఈ.ఎల్.టీ.ఏ.ఐ.చీఫ్ ఎగ్జ్ క్యూటివ్ డా. కే ఎలాంగో అన్నారు. గురువారం ప్రభుత్వ సిటీ కాలేజీ ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో 'ఇండియా రీడ్స్' అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసరు ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ డా. ఆది రమేష్ బాబు, కన్వీనర్ (ఈ.హెచ్.సి.సి) డా. బీ కృష్ణ చంద్ర కీర్తి సెమినార్ ను నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రొ. డా. కే.ఎలాంగో, గౌరవ అతిథిగా జరీనా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి డా. కే ఎలాంగో మాట్లాడాతూ.. ఇటివల కాలంలో ఏఐ ప్రభావం రోజు రోజుకు పేరుగుతుందని, దీని వల్ల భవిష్యత్తులో మానవుల ఉద్యోగాలను వారి స్థానంలో రోబోలు ఎలా భర్తీ చేయాబోతున్నాయని విద్యార్థులకు వివరించారు. రోజు రోజుకు భోధన ఎలా సాగుతుందని, ఎలా భోధిస్తే, విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలరో చెప్పారు. ప్రస్తుత సమాజంలో అధిక శాతం యువకులు మెబైల్ కే అలవాటు పడ్డరని దాని వల్ల యువకులు భవిష్యత్తులో ఎంత నష్టపోతారో ఆలోచించాలన్నారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి పుస్తక పఠనాన్ని ఎలా పెంచాలో పలు సూచనలు విద్యార్థులకు ఇచ్చారు. పుస్తకాలు, నవలలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, పుస్తక పఠనం వల్ల ఆలోచన విధానం, ఊహాశక్తి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పుస్తక పఠనం విద్యార్థులకు ఎంత ముఖ్యమో, పఠనంలో ఎన్ని రకాలు ఉన్నాయో.. స్పష్టంగా చెప్పారు. వేగంగా చదవడం, నెమ్మదిగా చదవడం మధ్య వ్యత్యాసాల గురించి తెలిపారు. ప్రసంగం అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగం అధ్యాపకులు బీ. గిరిధర్, రాజ్ కమల్, షైనీ నెల్సన్, అనుష, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.




## శంషాబాద్‌లో హైడ్రా బృందం పర్యటన..

**శంషాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 108,109 లలో ఉన్న రెండున్నర ఎకరాల భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు రావడంతో గురువారం శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావులతో కలిసి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించి, కోట్ల విలువ వేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే మీరు ఏం చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొండుపల్లి చెరువు వద్ద ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు రావడంతో ఈరోజు ఫీల్డ్ ఇన్స్పెక్షన్ పెట్టి పరిశీలించడం జరిగిందన్నారు ఈ పరిశోధనలు 109 సర్వేనెంబర్ లో ఉన్న రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమిలో మట్టి పోసి దంపించేసి రోడ్డు వేసి కబ్జా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. పక్కనే ఉన్న వెంచర్ నిర్వాహకులు ఈ ప్రభుత్వ భూమిని పార్క్ స్థలంగా లేఅవుట్లో చూపించారని తేలేదని వెంచర్ నిర్వాహకులపై స్థానిక పోలీస్ స్టేషన్లో హైడ్రా ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా శాటిలైట్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామన్నారు. పక్కనే ప్రభుత్వ స్మశాన వాటిక 108 సర్వే నెంబర్ లో కూడా అక్రమంగా హోల్డింగ్స్ ఏర్పాటు చేశారని తమ దృష్టికి వచ్చిందని వాటిని వెంబడి తొలగించడం జరుగుతుందన్నారు. చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించి విక్రయించిన కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సీఐ తిరుమలేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామంలో అధికారికంగా నిర్వహించాలి.

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్
- అడిషనల్ కలెక్టర్ మాధురికి కెవిపిఎస్ వినతి



**కొండాపూర్,మార్చ్ 27 (ప్రజాక్షేత్రం):** ఏప్రిల్ 14న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని అన్ని గ్రామాల్లో అధికారికంగా నిర్వహించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాటం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు,పట్టణాల్లో,బస్తీలలో ప్రభుత్వమే అధికారికంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించాలని అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్ర దేశానికి సమాజానికి ఆయన చేసిన అశేషమైన సేవ త్యాగం దేశభక్తి గురించి రాజ్యాంగం పైన కుల వివక్షత అంటరానితనం మనుషులంతా సమానమే వంటి చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.ఈ నెల లో జిల్లాలోని ప్రతి మండలంలో పౌర హక్కుల దినం నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల నుండి అధికారులందరూ పాల్గొనే విధంగా ఆదేశాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టమాటా రైతులకు కన్నీళ్ళు.. కిలో రూ.3



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** టమాటా పంట రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో టమాటా ధరలు భారీగా పడిపోవడంతో కనీస గిట్టుబాటు ధర కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. హోల్ సేల్ గా కిలో రూ. 3 మాత్రమే పలుకుతుండటంతో చేసేదేమి లేక రోడ్ల పక్కన పారేసి వెళ్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్తికి చెందిన ఓ రైతు ఒక్కోటి 30 కేజీల 56 టమాటా పెట్టెలను మహబూబ్ నగర్ రైతు బజార్ కు తీసుకు వెళ్ళగా.. దళారులు 39 పెట్టెలకు కేవలం రూ.3900 చెల్లించారు. మిగతావి కొనకపోవడంతో రోడ్డు పక్కన పారవేశాడు. కనీసం రవాణా ఛార్జీలు కూడా రాలేదని రైతు కన్నీళ్ళు పెట్టుకున్నాడు. మరోవైపు బహిరంగ మార్కెట్లో కేజీ టమాటా రూ.20 నుంచి 30 పలుకుతోంది. అయితే ఏపీ నుంచి అత్యధికంగా టమాటా దిగుమతి అవుతుండటంతో తెలంగాణలో టమాటా రేట్లు దారుణంగా పడిపోయి.. ఇక్కడి రైతుల వద్ద కొనేవారు కరువయ్యారు.

## మల్లన్నపై చైర్మెన్ సీరియస్

**తెలంగాణ బ్యూరో మార్చి 27(ప్రజాక్షేత్రం):** ప్రయివేటు స్కూళ్ల ఫీజుల విషయంలో బుధవారం శాసనమండలిలో జరిగిన చర్చకు బీజేపీ సభ్యులు ఏవీఎన్.రెడ్డి గురువారం వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎఫ్ఆర్సీ నిర్ణయించినట్టయితే దానికి విరుద్ధంగా ఉంటే తప్పని, అలాంటిదేమిలేదని చెప్పారు. సభలో సాటి సభ్యునిపై ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదన్నారు. దీనికి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జోక్యంచేసుకుని ఆ మాటలను రికార్డుల నుంచి తొలగించామని చెప్పారు. వెంటనే తీన్మార్ మల్లన్న జోక్యం చేసుకుని ‘ చైర్మెన్ సార్..ఆ మాటలను రికార్డుల్లో ఉంచండి’ అని అన్నారు. దీంతో రవీందర్ రావు జోక్యం చేసుకుని ‘ఎవరిని బెదిరిస్తున్నావు. అడ్డగోలు ఫీజులు ఎక్కడున్నవో చూపిస్తావా’ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు బీఆర్ఎస్ సభ్యులు కూడా తీన్మార్ మల్లన్నకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ గొడవను సద్దుమణిచేసేందుకు చైర్మెన్ మరోసారి జోక్యం చేసుకుని ‘సభలో మరో సభ్యుని గురించి మల్లన్న మాట్లాడం సాంప్రదాయాలకు విరుద్ధం. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తోంది’ అంటూ హెచ్చరించారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.




## భార్యకు లవర్ తో రెండో పెళ్లి చేసిన భర్త



**లక్నో మార్చి 27(ప్రజాక్షేత్రం):** ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో ఒక వ్యక్తి తన భార్యను ఆమె ప్రేమికుడితో వివాహం చేయించి, స్వయంగా వివాహానికి సహకరించాడు. వివాహ వేడుకకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ సంఘటన విస్తృత దృష్టిని ఆకర్షించింది. దీనిపై ప్రజల నుండి మిశ్రమ స్పందనలు వచ్చాయి. కతార్ జట్ గ్రామానికి చెందిన బబ్లూ 2017లో గోరఖ్‌పూర్‌కు చెందిన రాధికను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. ఆర్యన్ (7), శివాని (2). తన ఉద్యోగం కారణంగా, బబ్లూ తరచుగా తన కుటుంబానికి దూరంగా ఉండేవాడు. ఈ సమయంలో, రాధిక స్థానిక యువకుడైన వికాస్‌తో సంబంధాన్ని పెంచుకుంది. అది చివరికి వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంబంధాన్ని కనుగొన్న తర్వాత, బబ్లూ కోపంతో స్పందించడానికి బదులుగా, ఒక ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకున్నాడు. అతను తన భార్యను ధన్‌ఘాటా తహసీల్ కార్యాలయానికి తీసుకెళ్లి అఫిడవిట్ కోసం ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత తన భార్య రాధిక, వికాస్ వివాహాన్ని దానినాథ్ శివాలయంలో స్వయంగా జరిపించాడు. బబ్లూ తన పిల్లల పట్ల పూర్తి బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నాడు. తన భార్య సంతోషమే తనకు అత్యంత ముఖ్యమని నొక్కి చెప్పాడు. వివాహానికి వచ్చిన అతిథులు బబ్లూను అతని విశాల హృదయాన్ని ప్రశంసించినట్లు తెలుస్తోంది. వేడుకలో, రాధిక వికాస్‌తో దండలు మార్చుకుంటూ కన్నీళ్లతో కనిపించింది. చాలా మంది గ్రామస్తులు వివాహానికి హాజరయ్యారు. కొంతమంది తన భార్య ఆనందం కోసం బబ్లూ చేసిన త్యాగాన్ని ప్రశంసించగా, మరికొందరు అతని నిర్ణయాన్ని విమర్శించారు. దానిని అహేతుక చర్య అని అభివర్ణించారు.

## కంగ్టి తహసీల్దార్ కార్యాలయంలో మీడియాకు నో ఎంట్రీ

**కంగ్టి మార్చి 27(ప్రజాక్షేత్రం):** కంగ్టి తహసీల్దార్ కార్యాలయంలో "పత్రికా ప్రతినిధులు ముందుగా అనుమతి లేకుండా కార్యాలయంలోకి అనుమతించబడరు" అనే స్టికర్‌ను ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయంపై స్పష్టత కోరేందుకు వెళ్లిన విలేకరులకు ఊహించని అనుభవం ఎదురైంది. స్థానిక పాత్రికేయులు ఈ నిర్ణయంపై తహసీల్దార్ నజీమ్ ఖాన్‌ను వివరణ కోరేందుకు వెళ్లగా, ఆయన మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. అంతేకాకుండా, కంగ్టి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పాత్రికేయులను స్టేషన్‌కు రప్పించాలని పోలీసులకు ఆదేశించినట్లు సమాచారం.




**పాత్రికేయుల ఆగ్రహం**

ఈ నిర్ణయాన్ని స్థానిక మీడియా ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. "ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత తప్పనిసరి. ప్రజలకు సమాచారం అందించడమే మా బాధ్యత. కానీ, మీడియాను అడ్డుకోవడం, స్టేషన్‌కు పిలిపించడం ప్రెస్ ఫ్రీడమ్‌పై దాడి చేసినట్లే" అని ఓ విలేకరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆర్డీవో అశోక్ చక్రవర్తి వివరణ**

కంగ్టి తహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధిస్తూ స్టిక్కర్లు అతికించడం పూర్తిగా తహసీల్దార్ అబ్దుల్ నజీబ్ ఖాన్ స్వతంత్ర నిర్ణయం. ఇలాంటి నిబంధనలకు భారత రాజ్యాంగంలో ఎలాంటి మద్దతు లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఉండాలి, ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి. ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

## రిపోర్టర్‌లపై బియ్యం మాఫియా ముఠా దాడి

**డీఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు**

**జోగిపేట, మార్చి 27(ప్రజాక్షేత్రం):** జోగిపేట ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శ్రీనివాస్, అనీల్‌చారిలపై బియ్యం మాఫియా ముఠా దాడి చేసింది. కాగా వారిపై దాడి చేసిన ముఠాపై చర్యలు తీసుకోవాలని గురువారం టీయూడబ్ల్యూజే (హెచ్) నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యోగానంద్‌ల నేతృత్వంలో జర్నలిస్టులు డీఎస్పీ సత్తయ్య గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. అందోల్ జర్నలిస్టుల పై జరిగిన హత్యాయత్నం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఆందోల్ మండలం సంగుపేట శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బులోరా వాహనంలో యదేచ్చగా తరలిస్తున్న దశ్యాన్ని సాక్షి టీవీ రిపోర్టర్ శ్రీనివాసప్, వి 6 రిపోర్టర్ అనీల్‌చారిలో వీడియో తీస్తుండగా బియ్యం మాఫియా గుండాలు దానిష్ పటేల్, ఎండి షకిల్, పుట్నాల ఆశం, ఇలియాస్ అనే వ్యక్తులు కార్లో వచ్చి అందులో ఉన్న లాఠీలతో కక్ష్య పూరితంగా మూకుమ్మడి దాడి చేశారని ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్ అనే రిపోర్టర్ చెయ్యి విరిగిందని, ,మొఖం పై గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ నిందితుల పై జోగిపేట పోలీసులు కేసు నమోదు చేశారు.




# ఖైరతాబాద్ ఉప ఎన్నిక?.. టికెట్ కోసం రచ్చ రచ్చ!

**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం సుప్రీంకోర్టులో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కోర్టులో వాదనలు ముగిసి తీర్పు వచ్చేదెప్పుడో... కోర్టు..స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారో లేదో ప్రస్తుతానికి అయోమయమే. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వివాదం కొలిక్కి రాకముందే ఉప ఎన్నికల ఊహాగానాలు మాత్రం రాజకీయాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ఖాయమని.. ఉప ఎన్నికలు తథ్యమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ డాంభికంగా చెబుతోంది. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఏకంగా అసెంబ్లీ వేదికగానే ఉప ఎన్నికలు రావని కుండ బద్ధలు కొట్టారు. 2013నుంచి 2023వరకు పార్టీ మారినప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెందుకొస్తాయని ఎదురు ప్రశ్నించారు. ఇప్పుడున్న రాజ్యంగం..చట్టాలు, కోర్టులు అప్పుడు ఉన్నాయని..అప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెందుకొస్తాయంటూ లాజిక్ పాయింట్ వినిపించారు. అధికార ప్రతిపక్షాల వాదనలు ఎలా ఉన్న అంతిమ తీర్పు మాత్రం సుప్రీం కోర్టు.. అసెంబ్లీ స్పీకర్ లపైన అధారపడి ఉంది. ఇది ఇలా ఉంటే బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రం ఓ ఫ్లెక్సీ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తే టికెట్ మా నాయకుడికే ఇవ్వాలంటూ ఓ కాంగ్రెస్ నేత అనుచరులు పెట్టిన ఫ్లెక్సీ నియోజకవర్గ రాజకీయాల్లో కాక రేపింది. రాజు యాదవ్ అనే కాంగ్రెస్ నేత అనుచరులు ఏకంగా రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ల ఫోటోలతో ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైతే 30ఏళ్లుగా నిరంతరాయంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాజు యాదవ్ కే టికెట్ కేటాయించాలని మనవి అంటూ ఫ్లెక్సీలో రాసుకొచ్చారు. అది చూసిన వారంతా ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం తేలకముందే ఈ ముందస్తు కోయిల కూతలు ఎందుకంటూ సెటైర్లు సంధిస్తున్నారు. మరికొందరు మాత్రం కాంగ్రెస్ లోని వర్గపోరుకు ఇది నిదర్శనమని కామెంట్ చేశారు. అయితే రెండు రోజులుగా ఉన్న ఈ ఫ్లెక్సీని గురువారం ఎవరో తొలగించేయడం నియోజకవర్గ కాంగ్రెస్ లో వర్గపోరుకు మరింత ఆజ్యం పోసినట్లయ్యింది.




# ‘ఈ చెట్లు యమ డేంజర్’.. స్పీకర్ ఎందుకన్నట్టు?



**హైదరాబాద్ మార్చి 27(ప్రజాక్షేత్రం):** తెలంగాణలోని అసెంబ్లీ చర్చల నుంచి పాకిస్తాన్ వంటి దేశాల వరకు కోనోకార్పస్ చెట్ల గురించి తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ చెట్లు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, వాటిని తొలగించాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం ఎందుకు ఇంత ప్రాధాన్యత సంతరించుకుంది? కోనోకార్పస్ చెట్లు ఏమిటి, వీటి వల్ల ఏ సమస్యలు తలెత్తుతున్నాయి, ఎందుకు వీటిని నిర్మూలించాలనే డిమాండ్ వస్తోందనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుందాం.

**కోనోకార్పస్ చెట్లు ఏమిటి?**

కోనోకార్పస్ చెట్లు శంఖు ఆకారంలో పచ్చగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. డివైడర్లలో, పార్కులలో, నగర సుందరీకరణలో భాగంగా ఈ చెట్లను ఎక్కువగా నాటారు. ఇవి అమెరికా ఖండంలోని తీర ప్రాంతాలకు చెందిన మాంగ్రూవ్ జాతి మొక్కలు, ముఖ్యంగా ఫ్లోరిడా వంటి ప్రాంతాల నుంచి ఉద్భవించాయి. వేగంగా పెరగడం, ఎక్కువ నీరు అవసరం లేకపోవడం వంటి లక్షణాలతో ఇవి ఆకర్షణీయంగా కనిపించినా, వాటి ప్రభావం పర్యావరణంపై, మానవ ఆరోగ్యంపై ప్రతికూలంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్, పాకిస్తాన్, అరబ్ దేశాలు, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో ఈ చెట్లను విస్తృతంగా పెంచారు. నగరాల్లో పచ్చదనాన్ని పెంచడం, ఎడారి ప్రాంతాల్లో దుమ్ము, ఇసుక తుఫాన్లను అడ్డుకోవడం వంటి ఉద్దేశాలతో మొదట్లో ఈ చెట్లను ఎంచుకున్నారు. అయితే, కాలక్రమంలో వీటి దుష్ప్రభావాలు బయటపడడంతో చాలా ప్రభుత్వాలు వీటిని తొలగించే దిశగా అడుగులు వేస్తున్నాయి.

**తెలంగాణలో అసెంబ్లీలో చర్చ..**

తెలంగాణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా 273 కోట్ల మొక్కలు నాటినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 7 శాతం పెరిగిందని చెప్పారు. అయితే, ఈ మొక్కల్లో గణనీయమైన సంఖ్యలో కోనోకార్పస్ చెట్లు ఉన్నాయని, అవి పర్యావరణానికి హానికరమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. స్పీకర్ మాట్లాడుతూ, “ఈ చెట్లకు నీళ్లు అవసరం లేదు, ఎక్కడపడితే అక్కడ పెరుగుతాయి. ఆక్సిజన్ తీసుకుని కార్బన్ డయాక్సైడ్ విడుదల చేస్తాయి. వీటిపై పక్షులు కూడా కూర్చోవు. అలాంటి చెట్లను తెలంగాణ వ్యాప్తంగా నాటడం సరికాదు,” అని విమర్శించారు. వీటిని వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి సూచించారు. 2022లోనే తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఈ చెట్లను పెంచవద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటికీ వీటి నిర్మూలనపై చర్చ కొనసాగుతోంది.

**పర్యావరణంపై ప్రభావం..**

కోనోకార్పస్ చెట్లు వేగంగా పెరుగుతాయి కానీ వాటి వేర్లు బలంగా ఉండి భూగర్భంలోకి లోతుగా చొచ్చుకుపోతాయి. దీని వల్ల నీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ వ్యవస్థలు, ఇతర నిర్మాణాలు దెబ్బతింటాయి. అరబ్ దేశాల్లో ఈ చెట్లు భూగర్భ జలాలను అధికంగా వినియోగిస్తాయని, దీనివల్ల నీటి కొరత ఏర్పడుతుందని నిపుణులు గుర్తించారు. ఇరాక్‌లోని మిసాన్ ప్రావిన్స్‌లో జరిగిన అధ్యయనంలో ఈ చెట్ల వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం కలిగినట్లు తేలింది. అంతేకాక, ఈ చెట్లు పక్షులకు ఆకర్షణీయంగా ఉండవు, వీటి పండ్లు లేదా పుష్పాలు ఎలాంటి ప్రయోజనం కలిగించవు. స్థానిక పర్యావరణ వ్యవస్థకు ఇవి అనుగుణంగా లేనందున, స్వదేశీ చెట్లకు బదులుగా వీటిని నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని వృక్షశాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఆరోగ్యంపై ప్రభావం..**

కోనోకార్పస్ చెట్లు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు.ఇవి శ్వాసకోశ సమస్యలు, అలర్జీలకు కారణమవుతాయి. పాకిస్తాన్‌లోని కరాచీలో ఈ చెట్ల వల్ల ఆస్థమా రోగుల సంఖ్య పెరిగినట్లు పరిశోధనలు వెల్లడించాయి.

**పాకిస్తాన్, ఇతర దేశాల అనుభవాలు..**

పాకిస్తాన్‌లో కరాచీ, ఇస్లామాబాద్‌లో ఈ చెట్లను పెంచినప్పుడు మొదట్లో పచ్చదనం కోసం ఉపయోగపడినా, తర్వాత వాటి దుష్ప్రభావాలు బయటపడ్డాయి. కరాచీ యూనివర్సిటీ అధ్యయనాలు ఈ చెట్ల వల్ల గాలి నాణ్యత దెబ్బతిని, ఆస్థమా కేసులు పెరిగాయని నిర్ధారించాయి. అరబ్ దేశాల్లో కూడా ఇవి భూగర్భ జలాలను అధికంగా వాడటం, నిర్మాణాలకు నష్టం కలిగించడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఈ అనుభవాల ఆధారంగా కొన్ని దేశాలు వీటి పెంపకాన్ని నిషేధించాయి.

**తొలగించాలనే డిమాండ్ ఎందుకు..**

నిపుణులు కోనోకార్పస్ చెట్లను తొలగించాలని సూచించడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. అవి...పర్యావరణ హాని: ఆక్సిజన్ తీసుకుని కార్బన్ డయాక్సైడ్ విడుదల చేయడం, స్థానిక పర్యావరణ వ్యవస్థకు హానిచేయడం.

ఆరోగ్య సమస్యలు: శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలకు కారణం కావడం.మౌలిక వసతులకు నష్టం: ఈ చెట్టు వేర్లు భూగర్భంలో చొచ్చుకుపోయి పైప్‌లైన్లు, డ్రైనేజీలను దెబ్బతీయడం.

**ప్రయోజనం లేకపోవడం**

పక్షులకు, ఇతర జీవులకు ఉపయోగపడకపోవడం. కోనోకార్పస్ చెట్లు మొదట్లో పచ్చదనం, సౌందర్యం కోసం ఎంచుకున్నప్పటికీ, వాటి దీర్ఘకాలిక ప్రభావాలు పర్యావరణానికి, ఆరోగ్యానికి హానికరంగా ఉన్నాయని తేలడంతో తెలంగాణ నుంచి పాకిస్తాన్ వరకు వీటిపై చర్చ ఊపందుకుంది. స్థానిక జాతులైన చింత, వేప, మర్రి వంటి చెట్లను నాటడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీలు

**ముస్తాబాద్మార్చి 27(ప్రజాక్షేత్రం):** మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా చిప్పలపల్లి గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరా పై అధికారులను ఆరా తీశారు. డిమాండ్ ఎంత? సరఫరా ఎంత అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ డబుల్ బెడ్ రూం ప్రాంతం, ఎస్సీ కాలనీ లో పర్యటించి, నీటి సరఫరా పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ వేసవిలో ఎక్కడా తాగు నీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. దీనికి కావాల్సిన సామాగ్రిని సేకరించాలని, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ లోని మోడల్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు పరిశీలించారు. అనంతరం హాస్టల్ లో కిచెన్ గది, స్టోర్ రూమ్, సామాగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

**వైద్య సేవలు ఎలా ఉన్నాయి?**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని పలువురు పేషెంట్ల ను కలెక్టర్ ఆరా తీశారు. ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ, సిబ్బంది రిజిస్టర్, ల్యాబ్, మందులు పంపిణీ చేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సర్కార్ ఆసుపత్రిల్లోనే ఎక్కువ సంఖ్యలో డెలివరీలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇక్కడి పిహెచ్ కి కావాల్సిన వైద్యులు, సిబ్బందిని త్వరలో నియమిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. మిషన్ భగీరథ అధికారులు జానకి, ప్రేమ్ కుమార్, రాము, ఎంపీడీవో బీరయ్య, డాక్టర్ గీతాంజలి. తదితరులు పాల్గొన్నారు.



## సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కోదాడమార్చి 27(ప్రజాక్షేత్రం):** సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండా గ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊరగాయలతో దుష్ప్రభావాలా..!

వేసవి అంటే చాలా మందికి గుర్తుకు వచ్చే అంశాల్లో ఊరగాయ పచ్చళ్లు కూడా ఉంటాయి. ఇంటికి దూరంగా ఉండే వాళ్లు తమ అమ్మలు, అవ్వలను అడిగి మరీ వీటిని చేయించుకుంటారు. నషాళానికి తాకే కారంతో ఉన్నా.. ఈ పచ్చళ్లను తల్చుకుంటేనే నోరూరిపోతుంటుంది.

ఈ ఊరగాయ పచ్చళ్లు భారతదేశమంతా ఫేమస్. వీటికి విదేశాల్లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. విదేశాల్లో ఉండే చాలా స్టార్ హోటల్లు వీటిని స్పెషల్ ఆర్డర్స్‌లో తెప్పించుకుంటాయి. ఇంత ఫేమస్ అయిన ఊరగాయలతో మన ఆరోగ్యంపై దుష్ప్రభావాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మా తాతల కాలం నుంచి తింటున్నారు.. వాళ్లు 90 ఏళ్లకు కూడా 20 ఏళ్ల కుర్రాడిగానే ఉన్నారు అని కొట్టిపారేస్తారు.

కానీ నిజంగా ఊరగాయ పచ్చళ్లు తినడం అనేది మన ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు, పోషకారా నిపుణులు ఘంటాపథంగా చెప్తున్నారు. దీని వల్లే వచ్చే ఆరోగ్య సమస్యలు చిన్నాచితవి కూడా కాదని, ఇవి మన రోజువారీ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వారు అంటున్నారు. మరి ఇంతకీ అసలు నోరూరించే ఊరగాయలతో ఉన్న దుష్ప్రభావాలేంటో ఒకసారి తెలుసుకుందాం.. ఊరగాయాల్లో ఉండే ఒకేఒక ఆమ్లం మన ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు చెప్తున్నారు. అదే లాక్టిక్ యాసిడ్. మన శరీరానికి అవసరమైనప్పుడు ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. కానీ ఇది మితిమీరితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.

ఇది అధికమైతే మన శరీరంలో ఆక్సిడోసిస్ అనే ఒక పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కాస్తా బలహీనత, వాంతులు, నొప్పిని కలిగిస్తుంది.

హైబీపీ: శరీరంలో లాక్టిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల రక్తపోటు సమస్యలు వస్తాయి. అధిక రక్తపోటు ఏర్పడి.. అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అంతేకాకుండా ఆక్సిడోసిస్ కారణంగా వాంతులు, వికారం కలిగి రోజంతా అసౌకర్యంగా గడుస్తుంది.

కండరాల బలహీనత: లాక్టిక్ యాసిడ్ మన కండాలలో దృఢత్వాన్ని పెంచుతుంది. దాంతో పాటుగా కండరాల నొప్పిని కూడా అధికం చేస్తుంది. నొప్పి కారణంగా కండరాలు బలహీనమై మన రోజువారీ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

**అజీర్ణం:**

వీటన్నింటితో పాటు లాక్టిక్ యాసిడ్ స్థాయిలు అధికం కావడం వల్ల అజీర్ణ సమస్య కూడా వస్తుంది. మలబద్ధకం కూడా ఏర్పడుతుంది. Pickles వల్ల కడుపులో ఎసిడిటీ, నొప్పి కూడా వస్తాయి.

**గుండె జబ్బులు:**

అంతేకాకుండా ఆక్సిడోసిస్ కారణంగా నోరు పొడిబారడం అధికమవుతుంది. దీని వల్ల తినడం, తాగడంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. దీంతో పాటుగానే అధిక లాక్టిక్ యాసిడ్ వల్ల ఛాతీనొప్పి, హార్ట్ బీట్‌లో అవకతవకలు ఏర్పడి గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు.

**బలహీనమైన ఎముకలు:**

లాక్టిక్ యాసిడ్ ఎముకల స్థితిని శాశ్వతంగా ప్రభావితం చేస్తుంది. ఎముకల బలహీనతకు దారి తీస్తుంది. ఇది మన రోజువారీ జీవితంలో ఎన్నో సమస్యలకు దారి తీస్తుంది. అంతేకాకుండా మన శరీరంలో ఉష్ణోగ్రతలను కూడా అటూఇటూ చేస్తుందని చెప్తున్నారు.



# ప్రేమకు నిర్వచనం ఉందా?

ప్రపంచంలోని మధురమైన అనుభూతుల్లో ప్రేమ కూడా ఒకటి. దీనిని మహా కవులు కూడా అంగీకరించారు. ఈ విషయాన్ని తెలుగు గేయ రచయిత ఆత్రేయ కూడా 'ప్రేమ ఎంత మధురం' అని కొనియాడారు. కానీ అసలు ప్రేమ అంటే ఏంటి? అన్న ప్రశ్నకు మాత్రం ఎవరూ సమాధానం చెప్పలేరు. ప్రేమకు నిర్వచనం ఉందా? ఉంటే అదేంటి? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రేమ వేరు ఇష్టం వేరు అయితే వీటి మధ్య తేడా ఏంటి? ఈ ప్రేమను మనస్తత్వ శాస్త్రవేత్తలు ఎలా నిర్వచించారు? నిజమైన ప్రేమకు కొలమానాలు ఏమిటి? ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకొనే జంటలు పెళ్లి తర్వాత ఎందుకు విడిపోతున్నారు. ఈ విషయాలన్నీ ఈ కథనంలో తెలుసుకుందాం. కొందరేమో ప్రేమించి పెళ్లి చేసుకుంటే.. మరికొందరు పెళ్లి తర్వాత ప్రేమించుకుంటారు. ప్రేమలో ఫెయిల్ అయిన భగ్నప్రేమికులు ఉన్నారు. ప్రేమకు నిర్వచనం చెప్పడం చాలా కష్టం. ప్రేమకు సంబంధించిన నిర్వచనాలన్నీ అస్పష్టంగా ఉంటాయి. ప్రేమకు నిర్వచనం చెప్పడం అసాధ్యమే కానీ ప్రేమ రకరకాలు అని మనస్తత్వ శాస్త్రవేత్తలు చెబుతారు. స్త్రీ పురుషుల హృదయ స్పందనను బట్టీ, వారికి జీవితం గురించి ఉన్న అభిప్రాయాలను బట్టీ, వారి బాల్య జీవితాన్ని బట్టీ వారిలో ప్రేమ భావాలు రకరకాలుగా ఉదయిస్తాయి. అనేక విధాలుగా ప్రేమ పడుతుంది.

**ప్రేమ మూడు రకాలు**

ప్రేమలో మొదటి రకంచా చెప్పుకోవచ్చు. శారీ సౌందర్యారాధన, అతి సన్నిహితంగా ఉండడం, ఇంకా భాగస్వామి మనసుకు సరిగా స్పందించడం వంటివి ఈ ప్రేమ లక్షణాలు, రెండవ రకం ప్రేమ లూడస్ లేదా.. సరదా. ఈ రకమైన ప్రేమను ఇష్టపడే వాళ్లు కేవలం సరదా కోసం ప్రేమిస్తారు. శాశ్వతమైన బంధం ఏర్పరుచుకోవాలి. అన్న కోరిక వీరికి ఏ మాత్రం ఉండదు.. మూడవ రకం ప్రేమ స్టార్ట్ లేదా ఫిలియా, ఈరకం ప్రేమికులు అనురాగం పెంచుకోవాలనీ, అన్ని అనుభవాలనూ కలిసి పంచుకోవాలనీ, స్నేహంగా ఉండాలనీ నమ్మకంతో ఉంటారు. వీరి ప్రేమలో మోహానికి స్థానం ఉండదు.

ఈ మూడు రకాల విభజనలో నుంచి మరో మూడు రకాల ప్రేమలు కూడా శాస్త్రజ్ఞులు గుర్తించారు. అవి మానియా, ప్రాగ్మా, అగేప్, మానియా అంటే పిచ్చి, అందుకే మానియా లేదా పిచ్చిప్రేమలో అసూయ, ఈ వ్యక్తి నాకు మాత్రమే దక్కాలి అన్న భావన, ఎదుటి మనిషితో సంబంధం లేకుండా. తన ప్రేమ గురించీ, తన భావాలను గురించి మాత్రమే ఆలోచనలు ఉంటాయి. ప్రాగ్మా అంటే వాస్తవికత. ఈ రకం ప్రేమికులు ఊహలకు దూరంగా, వాస్తవానికి దగ్గరగా ఉంటారు. సాధ్యాసాధ్యాలు విచారించి కానీ వీరు ఎవరినీ ప్రేమించరు. జీవితాంతం ఉండే అనుబంధాన్ని కోరుకుంటారు. తాము ప్రేమించదలచుకున్న వ్యక్తిలో ఉండవలసిన లక్షణాలు ముందుగానే నిర్ణయించుకుని ఆ లక్షణాలు ఉన్న వ్యక్తి చారసపడినప్పుడు ప్రేమిస్తారు. తొలిచూపులో ప్రేమలో పడటం వంటివి వీరికి తెలియదు ఇక మూడవది. అగేప్, దీనినే కథలలో నవలల్లో అత్యుత్తమంగా వర్ణిస్తారు. ఎదుటి వారికి మనం ఏం చేయగలం, ఏమివ్వగలం అన్న ఆలోచన మాత్రమే ఉంటుంది. క్షమాగుణం, ఫలితాన్ని ఆశించకుండా పనిచేయడం, తాము ప్రేమించిన వారి సుఖాన్ని మాత్రమే కోరుకోవడం ఈ ప్రేమ లక్షణాలు. తాము ప్రేమించిన వారి కోసం ఏ త్యాగమైనా చేయగబడు భార్యాభర్తల మధ్య కానీ, ప్రియసీప్రియుల మధ్య కాని వారి ప్రేమ ఏ రకందే గుర్తించి, వారి ప్రేమలలోని తేడాను బట్టి వారి ప్రేమ ఎంత గాఢంగా ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎవరి ప్రేమా కూడా పూర్తిగా ఒకే రకంగా ఉండదు. కొన్ని లక్షణాలు ఒక రకంగా, మరికొన్ని లక్షణాలు ఇంకో రకంగా ఉంటాయి. నిత్యజీవితంలో ఎక్కువమంది ప్రేమలో స్టార్ట్, ఈరాస్ కలసి ఉంటాయి. వీరు స్నేహపూరితమైన బంచాలు ఎక్కువ పాళ్ళలోనూ, శారీరకబంధం తక్కువ పాళ్ళలోనూ కోరుకుంటారు. ఈ రకమైన ప్రేమ ఎల్లప్పుడూ నిలుస్తుంది. లూడస్ ప్రేమికుల బంధం ఎక్కువ కాలం నిలువలేదు. కానీ ఉన్నంతకాలం ఆనందమే ఆనందం. ఉంటుందో, ఎంతకాలం నిలుస్తుండే చెప్పవచ్చును, ప్రేమ గురించిపద్యకృతాలలో దూరం ఎక్కువయ్యే కొద్ది అపార్థాలకు దారితీసే ఆవకాశం ఎక్కువ ఉంటుంది.

**ప్రాగ్మా ఎప్పటికీ ఉంటుంది**

ప్రేమికుల దృక్పథాన్ని బట్టి ప్రేమ ఎంత కాలం ఉంటుంది అని చెప్పవచ్చు. సఫలమా, విఫలమా ఎవరు నిర్ణయిస్తారు? మీలా కొట్టుకుంటూ కలసి ఉండే కన్నా మాలా విడిపోవడం మేలు అంటే సమాధానం లేదు. కదా చివరగా ఎవరికీ అందగా వచ్చని విషయం. త్యాగమే పరాకాష్టగా ఉన్న ఆగేపలనే ప్రేమమానసిక శాస్త్రవేత్తలకు పుస్తకాలలో చప్ప నిజ జీవితంలో ఎక్కడా కనిపించలేదు.





# నాలుక.. రుచిని గ్రహించట్లేదా.. ప్రమాదమే..!

రుచి.. ఇది ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. అందులో సందేహం అక్కర్లేదు. ఒక వ్యక్తికి నచ్చిన ఆహారం మరొకరికి నచ్చకపోవడం సర్వసాధారణం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన స్టార్ హోటళ్లలో కూడా ఇద్దరిని మెప్పించగల డిష్‌లు లేవని చెప్తుంటారు. అంటే తాము తయారు చేసిన వంటకాల్లో కూడా చాలా మంది చాలా వంకలు చెప్తుంటారని స్టార్ చెఫ్‌లు కూడా ఒప్పుకుంటారు. దీనంతటికి కారణం మన జిహ్వ అని చెప్తున్నారు. కొన్నికొన్ని సందర్భాల్లో మన నాలుకు ఉండే రుచిని గ్రహించే సామర్థ్యం మందగిస్తుంది. మరికొన్ని సందర్భాల్లో ఏది తిన్నా చిరు చేదుగా అనిపిస్తుంది. చాలా మంది దీనిని లైట్‌గా తీసుకుంటారు. కానీ ఇది ఏమాత్రం మంచి అలవాటు కాదని నిపుణులు చెప్తున్నారు. అరుచి చాలా పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒక్కసారిగా నాలుక రుచి మందగించినా, రుచిని గ్రహించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినా చాలా ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని వివరిస్తున్నారు.

మన నాలుక తన సామర్థ్యాన్ని శరీరం అస్వస్థకు లోనైప్పుడు మాత్రమే కోల్పోతుందని చెప్తున్నారు. అందుకు జ్వరం ఒక ఉదాహరణ అని చెప్తున్నారు. శరీరంలో జ్వరం ఉన్న సమయంలో ఏమి తిన్నా చేదుగా అనిపిస్తుందని, రుచి తెలియడం మొదలైతే జ్వరం తగ్గినట్టేనని వైద్యులు కూడా నమ్ముతారని చెప్తున్నారు. అదే విధంగా అకస్మాత్తుగా నాలుక తన సామర్థ్యాన్ని కోల్పోయిందంటే శరీరంలో ఏదో అస్వస్థత ఉండటమే, వచ్చే ప్రమాదం ఉండటమే కారణమై ఉండొచ్చని వైద్య నిపుణులు అంటున్నారు. పలు తీవ్ర సమస్యలను కూడా ఈ అరుచి సూచిస్తుందని అంటున్నారు. సాధారణంగానే మనం అనారోగ్యంతో ఉన్న సమయంలో నాలుక రుచి, రంగు మారతాయి. అందుకే అనేక సందర్భాల్లో వైద్యులు చికిత్స సమయంలో నాలుక రంగును కూడా పరిశీలిస్తారని నిపుణులు వివరిస్తున్నారు. మరి ఇంతకీ అరుచి ఎటువంటి ఆరోగ్య సమస్యలను సంకేతాలిస్తుందో చూద్దామా..

**ఫ్లూ:**

ఫ్లూ జ్వరాలు సోకిన సమయంలో అత్యంత సాధారణంగా వచ్చే లక్షణం అరుచి. ఎవరైనా ఫ్లూతో బాధపడుతున్నప్పుడు, నాలుక రుచి కోల్పోవచ్చు. ఇది సాధారణ శారీరక సమస్య, కానీ కొన్ని సందర్భాల్లో ఇది వ్యాధి లక్షణం కూడా కావచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

నరాల సమస్యలు: అల్జీమర్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్, పార్కిన్సన్స్ వ్యాధి వంటి అనేక నాడీ సంబంధిత వ్యాధులు వచ్చినా, వచ్చే ప్రమాదం ఉన్న సమయంలో కూడా నాలుక తన రుచి సామర్థ్యాన్ని కోల్పోతుంది. వీటితో పాటు పలు ఇతర నాడీ వ్యవస్థ సమస్యల వల్ల కూడా నాలుక రుచిని గ్రహించే సామర్థ్యంలో మార్పులను కలిగిస్తాయి.

**దంత సమస్యలు:**

దంత సమస్యలు కూడా నాలుక రుచిని ప్రభావితం చేస్తాయి. చిగురువాపు, కుహరం, నోటిని శుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. దంత సమస్యలకు వైద్యం చేయించుకున్న ప్రారంభ దశల్లో కూడా కొందరిలో ఈ అరుచి కనిపిస్తుందని వైద్యులు చెప్తున్నారు.

**దగ్గు – జలుబు:**

చాలా సాధారణంగా వచ్చే రోగాలలో దగ్గు, జలుబు తప్పకుండా ఉంటాయి. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు వచ్చాయంటే దగ్గు, జలుబు వచ్చేస్తాయి. ఇవి వచ్చిన సమయంలో కూడా నాలుక(Tongue) రుచిని కోల్పోవచ్చు. జలుబు చేసిన సమయంలో ముక్కులు మూసుకుపోయినట్లు అనిపిస్తుందని, మన రుచిని నిర్ణయించడానికి ముక్కు కూడా బాధ్యత వహిస్తుందని వైద్యులు చెప్తున్నారు. అందువల్లే దగ్గు, జలుబు చేసినా అరుచి కలుగుతుందని చెప్తున్నారు వైద్యులు.

**మధుమేహం:**


మధుమేహ రోగులు తరచుగా వారి నాలుక రుచిలో మార్పులను ఎదుర్కొంటారు. వారి రక్తంలో చక్కెర స్థితిని తెలుసుకోవడానికి ఇది చాలా ముఖ్యమైనది.

# జోరు పెంచిన అందాల భామ రితికా



తెలుగు చిత్ర పరిశ్రమలో అందాల భామ రితికా నాయక్ జోరు పెంచింది. విశ్వక్ సేన్'అశోక వనంలో అర్జున కళ్యాణం' మూవీలో తొలిసారి నటించినప్పడే తెలుగు దర్శక నిర్మాతల దృష్టిలో ఆమె పడింది. అప్పటి నుండి వరుసగా రితికా నాయక్ కు ఆఫర్స్ వస్తూనే ఉన్నాయి. అప్పట్లోనే ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్' మూవీలో రితిక హీరోయిన్ గా ఎంపికైంది. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను మధుర శ్రీధర్ రెడ్డి, కేఈ జ్ఞానవేల్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు. అయితే... ఈ సినిమా షూటింగ్ అనుకున్నంత వేగంగా మాత్రం సాగడం లేదు. ఇదే సమయంలో రితికా నాయక్... పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' లో నటించే ఛాన్స్ దక్కించుకుంది. తేజ సజ్జా హీరోగా ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కూడా పలు మార్లు వాయిదా పడి ఎట్టకేలకు ఈ యేడాది ఆగస్ట్ 1న జనం ముందుకు రాబోతోంది. దీనిని పీపుల్స్ మీడియా పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. అప్పట్లోనే గీతా ఆర్ట్స్ సంస్థలోనూ రితికా నాయక్ కు కొన్ని ప్రాజెక్ట్స్ లో ఛాన్స్ దక్కబోతోందంటూ వార్తలు వచ్చాయి. కానీ అధికారికంగా మాత్రం ఏ ప్రకటన రాలేదు. ఇదిలా ఉంటే ఇప్పడు వరుసగా రెండు ఆఫర్స్ ను రితికా నాయక్ చేజిక్కించుకుంది. ఇటీవల రెగ్యులర్ షూటింగ్ మొదలెట్టిన వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే సమయంలో ఆమెకు హీరో గోపీచంద్ మూవీలోనూ నటించే ఛాన్స్ దక్కినట్టు వార్తలు వస్తున్నాయి. గోపీచంద్ తో గతంలో 'సీటీమార్' మూవీని నిర్మించిన శ్రీనివాస చిట్టూరి... ఇప్పడు మరో సినిమాను ప్రారంభించారు. ఇటీవలే దీని పూజా కార్యక్రమాలు జరిగాయి. 'ఘాజీ' ఫేమ్ సంకల్ప్ రెడ్డి దీనికి దర్శకుడు. 7వ శతాబ్దానికి చెందిన ఓ యదార్ధ గాథను భారీ స్థాయిలో సంకల్ప్ రెడ్డి తెరకెక్కించబోతున్నాడు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలోనూ రితికా నాయక్ హీరోయిన్ గా ఎంపికైందట. ఇటీవలే గోపీచంద్, రితిక పై ఫోటో షోటో చేశారని తెలుస్తోంది. ఆ రకంగా ఈ రెండు, మూడు సంవత్సరాలలో రితికా నాయక్ నాలుగైదు చిత్రాలతో తెలుగు చిత్రసీమలో తనదైన ముద్రను వేయబోతోంది.

# 'బాబు తరువాతే ఎవరైనా'..! అభిమానుల రచ్చ



తెలుగు చిత్ర పరిశ్రమలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇప్పటికిప్పడు నంబర్ వన్ డైరెక్టర్ ఎవరంటే టకీమని వచ్చే సమాధానం ఎస్ఎస్ రాజమౌళి. సినిమా సినిమాకు తన స్థాయిని పెంచుకుంటూ పోతున్నారు. ఇపుడు తన బ్రాండ్ తో హీరోలని పాన్ ఇండియా మార్కెట్ పరిచయం చేస్తున్నారు. ఇలా బాహుబలి సినిమాతో ప్రభాస్ నుంచి మొన్న RRR సినిమాతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ లని కూడా తాను పరిచయం చేశారు. కాగా ఇక్కడ నుంచి ఓ సినిమా క్రెడిట్ లో రాజమౌళికి సింహ భాగం దక్కాలని తన ఫ్యాన్స్ సహా న్యూట్రల్ ఆడియెన్స్ లో ఉంది. అయితే మన తెలుగు సినిమా స్టార్ హీరోస్ ఫ్యాన్స్ కి ఒక అలవాటు ఉంది. అది ఏ హీరో అభిమానులు అయినా కూడా సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఆ క్రెడిట్ హీరోకి ఒకవేళ ఫెయిల్ అయితే నైస్ గా దర్శకుని మీద తోసేస్తారు. మరి ఇది రాజమౌళి విషయంలో కూడా కొన్నిసార్లు జరిగాయి. కాగా ఎక్కడ వరకో ఎందుకు ఇపుడు చేస్తున్న మహేష్ బాబు సినిమా అలాగే ముందు ఆర్ఆర్ఆర్ సినిమాకి మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో రాజమౌళి వీలైనంత వరకు కాంట్రవర్సీలు పెట్టుకోకూడదు అనే చూస్తున్నట్టుగా అర్థం అవుతుంది. కొన్ని నిజాలు చెప్పకోవాల్సి వస్తే ఆర్ఆర్ఆర్ అనే సినిమా రామ్ చరణ్ నే ప్రధాన పాత్రగా స్టార్ట్ చేశారు. రచయిత విజయేంద్ర ప్రసాద్ నుంచి డే 1 సినిమా చూసిన ఏ ఆడియెన్ ని అడిగినా కూడా రామ్ చరణ్ పైనే మొదటి మాట వస్తుంది. సినిమా టైటిల్ సహా గ్లింప్స్, సినిమాలో ఎంట్రీ ఏవి చూసుకున్నా సరే మొదట చరణ్ పాత్ర తోనే మొదలవుతాయి. దీనితో తమ హీరో పక్కకి వెళుతున్నాడని సోషల్ మీడియాలో అప్పట్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ చేసిన రచ్చకి వీళ్ళతో గొడవలు ఎందుకులే అని మొదట ఎన్టీఆర్ పేరుని ట్యాగ్ చేస్తూ సినిమాలో పొందుపరిచారు. కాగా ఇపుడు మళ్ళీ ఇదే తరహాలో మహేష్ ఫ్యాన్స్ తో జక్కన్నకి ఇష్యూ నడుస్తుంది. ఆ మధ్య రాజమౌళి కాంపౌండ్ యంగ్ హీరో సింహ కోడూరి మత్తు వదలరా ప్రమోషన్స్ లో SSMB29 అనే ట్యాగ్ కాకుండా SSRMB అనే ట్యాగ్ చెప్పినందుకు సోషల్ మీడియాలో మహేష్ అభిమానులు దానిని తీసుకోలేకపోయారు. తమ హీరోని ఇంటర్నేషనల్ మార్కెట్ కి పరిచయం చేస్తున్న దర్శకుడు అని కూడా చూడకుండా తమ హీరోకే మొదట క్రెడిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరి దీనినే సాగదీయడం ఇష్టం లేక రాజమౌళి అప్పడు ఎన్టీఆర్ విషయంలో చేసినట్టే తాను కూడా SSMB29 అనే ట్యాగ్ నే కంటిన్యూ చేస్తున్నారు. దీనితో ఈ విషయంలో మహేష్ అభిమానులు గెలిచినట్టు అయ్యింది. కాగా ఇలా రాజమౌళి లెటర్ అంటూ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనితో బాబు తర్వాతే ఎవరైనా అంటూ మహేష్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు.

# రజనీకాంత్ నుంచి నేర్చుకున్నా



సినీప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో రజనీకాంత్ 'కూలీ' ఒకటి. ఈ సినిమాలో నటి శ్రుతిహాసన్ కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రజనీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి శ్రుతి మాట్లాడారు. 'కూలీ' లాంటి భారీ బడ్జెట్ సినిమాతో పాటు తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రల్లో చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని శ్రుతి తెలిపారు. "రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. అంతపెద్ద స్టార్‌గా ఎలా ఎదిగారో ఆయనతో వర్క్ చేస్తున్నప్పడు అర్థమైంది. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, పాత్ర కోసం కష్టపడేతత్వం ఇలా ఎన్నో విషయాల్లో ఆయన్ని చూసి స్ఫూర్తిపొందాను. వినయంగా ఉంటారు. సెట్‌లో ఎప్పడూ ఎనర్జిటిక్‌గా పని చేస్తారు. ఆయన సెట్‌లో ఉంటే పాజిటివ్‌గా అనిపిస్తుంది. ఒక వ్యక్తిగానూ ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ముఖ్యంగా ఇతరులతో ఎలా వ్యవహరించాలో రజనీకాంత్‌ని చూసి తెలుసుకున్నా. 'కూలీ'లో నా పాత్ర చాలా సింపుల్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అవుతుంది. లోకేశ్ దర్శకత్వంలో వర్క్ చేయడం నా కల. అందుకే ఆయన ఈ సినిమా గురించి చెప్పగానే అంగీకరించాను. ఇలాంటి సినిమాల్లో విభిన్నమైన పాత్రలు ఉంటాయి వాటిని తెరపై చూపించడం నిజంగా సవాలే. లోకేశ్ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని దీన్ని తెరకెక్కించారు" అని శ్రుతిహాసన్ తెలిపారు. రజనీకాంత్ - డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రమే 'కూలీ'. ఇటీవలే దీని చిత్రీకరణ పూర్తయింది. ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. పూజాహెగ్డే ప్రత్యేక గీతంతో సందడి చేయనున్నారు.

# 'లడ్డు గాని పెళ్లి బాధలు మామూలుగా లేవు కదా'!

కాలేజీ బ్యాక్ డ్రాప్ లో జరిగే కథతో నవ్వులు పూయించిన చిత్రం మ్యాడ్ మూవీ. అయితే 2023 అక్టోబరులో విడుదలైన ఈ చిత్రం అప్పట్లో ఘన విజయం సొంతంచేసుకుంది. ఈ విజయవంతమైన 'మ్యాడ్' చిత్రానికి కొనసాగింపుగా రూపొందిన చిత్రమే 'మ్యాడ్ స్క్వేర్'. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ కథానాయకులు. కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. సూర్యదేవర హారిక, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మార్చి 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ ను విడుదల చేసింది. లడ్డు గాడి పెళ్లి ముచ్చటతో మొదలైన ఈ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా ఉంది. నటీనటుల సంభాషణ.. కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా సాగింది. ఆసక్తికర పంచ్ డైలాగులు, నటీనటుల హావభావాలతో నవ్వులు పూయించారు. మరి ట్రైలర్ ఇలా ఉంటే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు..!



PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070. PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR.
PHONE NUMBER 9177920459, EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330